సంపుటం 13 సంచిక 64 రిజిస్టర్ నెం. H 15 స్థాపితము 1925

గోలకొండపత్రిక

10—3—1960 హైదరాబాదు గురువారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

మచ్చాకీలకు, నీరటీలకు జీతపు బకాయాలు

హైదరాబాద్, మార్చి 9

"మచ్చాకీల"కు మరియు "నీరటీల"కు ఇంతకు యివ్వవలసిన జీతపు బకాయాలు యిచ్చుటకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రు. 10,72,200 లను మంజూరు చేసినది.

ఈ విషయాన్ని తెలంగాణాలోని గ్రామాల్లో పని చేస్తున్న మార్చి నెలంతరు లోగా మచ్చాకీలు, నీరటీలు తమకు గావలసిన డబ్బును తమ యజమానులనుండి వసూలు చేసుకోవాలని తెలంగాణా గ్రామాధికారుల సంఘం వారు గ్రామాధికారులను కోరుతున్నారు.

ఇండియా- పాకిస్తాన్ సంబంధాలు

[illegible]

చేతివృత్తుల ఉత్పత్తుల విక్రయానికి దేశవ్యాప్తమైన వ్యవస్థ

చైనీయులు క్రొత్తగా ఏమీ ఆక్రమించుకోలేదు

లడక్ ప్రాంతంలోని ఉప్పుగనులు పూర్వం ఆక్రమించుకొన్నవేనని ప్రధాని శ్రీ నెహ్రూ

కొత్త ఢిల్లీ, మార్చి 9

గడచిన ఏడెనమిది నెలలనుండి చైనీయులు భారతదేశపు మరే భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించుకొనలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

చైనీస్ బలాల ఆక్రమణలో ఉన్న భారత భూభాగం ఎంతో స్పష్టంగా తేల్చి చెప్పడానికి ఏలులేదని బహుశః 12 వేల చదరపు మైళ్లు ఉండవచ్చని తొలుత విదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి పి. కె. దేవ్ వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

చైనీయుల ఆక్రమణ క్రిందగల ఈ ప్రాంతం ఇంకా విస్తరింపబడుచున్నదా లేక యథాప్రకారం ఉన్నదా? అన్న ప్రశ్నకు ప్రధాని నెహ్రూ తాము ఎరిగి ఉన్నంతవరకు పరిస్థితిలో ఎట్టి మార్పు లేదన్నారు. అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ క్రితం ఏడెనిమిది నెలలబట్టి పరిస్థితిలో మార్పు లేదని వివరించారు. చైనీయుల ఆక్రమణ క్రిందఉన్న ఈ భూభాగం నిర్మానుష్యమైనదని అక్కడ అరుదుగా నివసించే జనేతరులు తీసుకొనబడలేదని సాధారణంగా వేసవిలో కొంతమంది గొఱ్ఱెల కాపరులు తమ మందల మేపుకొనడానికి అటువైపు వెళ్ళుతుంటారని సూచించారు.

లడక్‌లో చైనీయులు ఆక్రమించుకొన్న ప్రాంతంనుండి భారత ప్రభుత్వానికిగాని లేక జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వానికిగాని ఏమైనా ఆదాయం వస్తూఉండేదా? అని రాధ్ లాల్ వ్యాస్ అడుగగా ఇట్టి ప్రశ్నలు వేయరానివని సమాధానం వచ్చినది. ఫారిమరియు టిబెట్‌లోని యాటుంగ్ మధ్యగల నాథుల కనుమ సమీపంలో చైనీయులు విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారని ఈ మధ్య కలకత్తా పత్రికలో పడినవార్త గూర్చి ప్రభుత్వానికి ఏమైనా సమాచారం అందినదా? అని శ్రీమతి హమీదా అహ్మద్ వేసిన ప్రశ్నకు విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ అట్టి విమానాశ్రయమేదీ నిర్మింపబడ్డట్టు ప్రభుత్వానికి ఎట్టి వర్తమానం అందలేదన్నారు. లడక్‌లోని ఉప్పు గనులు చైనీయులు ఈ వరకు ఆక్రమించుకొన్న భూమిలోనివా లేక క్రొత్తగా దాని ఆక్రమణ లోనికి వెళ్లినట్లా అని ఎన్. జి. గోరే అడిగాడు. ఇవి క్రొత్తగా ఆక్రమించుకొనబడలేదని చైనీయులు పూర్వం ఆక్రమించుకొన్న భూభాగపు పరిధిలోనివే ఇవి వస్తాయని నెహ్రూ అన్నారు.

అగాదిర్ శిథిలాలనుండి మరో ఇద్దరు బయటపడ్డవైనం

రాబత్, మార్చి 9

అగాదిర్ శిథిలాలలో ఇద్దరు మొరాకో జాతీయులు సజీవంగా నిన్న వెలికి తీయబడినారు. వీళ్లద్దరు తండ్రి కొడుకులు. టాల్ బోర్డు బస్తీలోని ఒక శిథిల భవనంనుండి వీరు భూకంపం సంభవిల్లిన 8 రోజులతర్వాత కాపాడించారు.

సర్కస్‌కంపెనీకోతి!

ఏల్ ఎవిల్, మార్చి 9

ఇక్కడ ప్రదర్శనల ఇస్తున్న పోలిష్ సర్కస్ కంపెనీకి చెందిన కోతిఒకటి మూడురోజులపాటు తప్పించుకొనిపోయి ఈనగరములోని పలు ఇండ్లలో రెఫ్రిజిరేటర్లపై దాడి చేసినది.

రెట్లపైనే కాదు రెఫ్రిజిరేటర్లలో కూడా పండ్లు తినుబండారాలు ఉంటాయని ఇది గ్రహించినది, ద్రాక్ష పీమ రేగు మొదలగు పెక్కు రకముల పండ్లను స్వాహా చేసినది.

కొనకు సర్కస్‌కంపెనీవారు ఈ కోతిని తిరిగి పట్టుకొన గలిగారు.

మెదక్ జిల్లా కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 9

మెదకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఇంకా కార్యవర్గమును ఎన్నుకొనుటకుగాను సర్వసభ్య సమావేశంమార్చి 17న సాయంత్రం 5 గంటలకు గాంధీభవనములోజరుగును. —

అనంతపురం జిల్లాలోని సంస్థానాలు

హైదరాబాద్, మార్చి 9

అనంతపురం జిల్లాలోని అనేక ఇనాం సంస్థానాల విషయంలో 1368 ఫసలీకి ప్రభుత్వం తరఫున సెటిల్‌మెంట్సు డైరెక్టరు 17-12-59వ తేదీనరు. 8243 లను అనంతపురం జిల్లా జడ్జి అయిన సంస్థానాల రద్దు ట్రిబ్యునల్ వద్ద తాత్కాలిక చెల్లింపుగా డిపాజిటు చేశారు.

50 వేల విరాళంతో ప్రసూతి గృహం

మక్తల్‌లో ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, మార్చి 9

మక్తల్ వరోవృద్ధుడు శ్రీ ఆదిరాజు శేషయ్యశ్రేష్ఠి యిచ్చిన రూ 50 వేలతో నిర్మించిన ప్రసూతి గృహానికి ముఖ్యమంత్రి సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు. దేశాభివృద్ధి తమశక్తి కొలది పాటుపడవలసినదిగా ముఖ్యమంత్రి ఈసందర్భములో ప్రజలనుద్దేశించి చేశారు. అంటరానితనాన్ని రూపుమాపాలని కూడా కోరారు.

బీద విద్యార్థులకు పరీక్ష ఫీజు

గ్రాంటు దరఖాస్తులకు గడువు పొడిగింపు

హైదరాబాద్, మార్చి 9

1960 మార్చి-ఏప్రిల్ నెలలలో జరిగే పరీక్షలకు పేద విద్యార్థులకు పరీక్ష ఫీజు గ్రాంటుచేసే పథకంకింద విద్యాశాఖనుండి 5-2-1960 తేదీలో వెలువడిన జి.ఓ.యం.యస్. నంబరు 334 లో పరీక్షఫీజు తగ్గింపుకు పెట్టుకునే దరఖాస్తులు విశ్వవిద్యాలయం రిజిష్ట్రారుకుగాని, లేక జిల్లా విద్యాశాఖాధికారికిగాని, ఇద్దరిలో ఎవరికి పంపవలసివుంటే వారికి 5-3-60 తేదీలోగా అందాలనివుంది. ఆ గడువును 5-3-60 తేదీనాక 20-3-60 వ తేదీగా పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

దేవాదాయ ధర్మాదాయ పరిశీలనా సంఘం

హైదరాబాద్, మార్చి 9

హైదరాబాదు, సికింద్రాబాదు దేవాదాయ ధర్మాదాయ పరిశీలన సంఘం ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి, శ్రీ డి. సూర్యనారాయణస్వామి అధ్యక్షతన మార్చి 5 వ తేదీన సమావేశమై జంటనగరాలలోని యీ దిగువ ఆరు సంస్థల నిర్వహణలో పారిశ్రామిక పరిశీలన జరిపారు.

1. శ్రీ గణేశ్ మందిర్, సికింద్రాబాదు. 2. శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయం, సికింద్రాబాదు. 3. శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయం-సికింద్రాబాదు, 4. శ్రీ జగన్నాథ ద్వార, హైదరాబాదు, 5. మట్ ఖేమ్‌దాస్, హైద్రాబాదు, 6. మట్ బాలక్‌దాస్, ఘాల్ పేట హైదరాబాదు

ఈ కమిటీ పై ఆరు సంస్థలను పూర్తిగా పరిశీలించి వాటి అభివృద్ధికి అనేక సలహాలను ఇచ్చారు. ఈ సంస్థల గురించిన రిపోర్టు కమిటీ ప్రభుత్వానికి త్వరలో సమర్పిస్తుంది.

బేడా, అర్ధణా నాణాలు

హైదరాబాద్, మార్చి 9

1906వ భారతీయ నాణెములచట్ట నిబంధనల క్రింద 75 శాతం రాగి, 25 శాతం నికెలుగల మిశ్రమంతోతయారయిన బేడా, అర్ధణా నాణాలు 1960 అక్టోబరు 1వ తేదీనుండి చెల్లనేరవని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ కింద ఉదహరించిన నోట్లు మాత్రం యీ నాణములు తీసుకోబడతాయి.

1. 1961 మార్చి 31వ తేదీ వరకు, రిజర్వుబ్యాంక్ ఆఫీసులన్నిటిలోనూ, ప్రభుత్వ పద్దులు చూస్తున్న-రిజర్వు బ్యాంకుకు చెందిన-ఏజన్సీ బ్యాంకులన్నిటిలోనూ, ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోనూ యీ నాణాలు స్వీకరింపబడతాయి. ఇంతేగాక గడువు పరకు తపాలా, తంతి, కార్యాలయాల్లోనూ రైల్వే ఆఫీసులలోనూ చెల్లుబడి అవుతాయి.

2. అంతేగాకుండా మళ్ళీ నోటీసు ఇచ్చేంతవరకు యీ నాణాలు బొంబాయి, కలకత్తా, మద్రాసు, కాన్పూరు, కొత్తఢిల్లీ, బెంగుళూరు, నాగపూరు రిజర్వు బ్యాంకు కేంద్రాలలో చెల్లింపులో వుంటాయి.

తిరుమల - తిరుపతి దేవస్థానం

హైదరాబాద్, మార్చి 19

తిరుమల - తిరుపతి దేవస్థానాల ట్రస్టుబోర్డు సభ్యత్వానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రాజీనామా ఇవ్వటంవల్ల, అయన స్థానే గూడూరు మాజీ పురపాలక సంఘాధ్యక్షుడు, శ్రీ పసుపులేటి సిద్దయ్య నాయుడిని నియమించారు. శ్రీ నాయుడు 24-10-1960 వరకు యీ పదవిలో వుంటారు. ఆ తేదీనే ఇప్పుడున్న ట్రస్టీబోర్డు గడువు ముగిసిపోతుంది.

హత్యసందర్భంగా ఇరువురి అరెస్టు

హైదరాబాద్, మార్చి 9

యెంకయ్య అనునాతని హత్యసందర్భంగా నగరపోలీస్ క్రైమ్స్ బ్రాంచి వారిచే సాయిలుబాలయ్య అను ఇరువురు అరెస్టుచేయబడినారు.

వీరిద్దరు మల్లేపల్లివద్ద ఈ నెల 8 వ తేదీన కర్రలతో యెంకయ్యను కొట్టారట. అదెబ్బలకు గురియయ్యి మృతి చెందాడు.

ఆర్థిక సహాయానికి పారిశ్రామిక సహకార బ్యాంకుల స్థాపనావశ్యకత

చేతివృత్తుల సహకార సంఘాలలో తయారయిన వస్తువుల అఖిలభారత ప్రదర్శన ఏర్పాటుకు అభ్యర్థన

ప్రాంతీయ చర్చాగోష్ఠి సిఫార్సులు

హైదరాబాద్, మార్చి 9

చేతి వృత్తుల సహకార సంఘాల ఉత్పత్తులను విక్రయించడానికి దేశవ్యాప్తంగా ఒక మార్కెటింగు వ్యవస్థనుఏర్పాటు చేయాలని, చేతివృత్తుల సహకార సంఘాలపై యిక్కడ జరుగుతున్న ప్రాంతీయ చర్చా గోష్ఠిలో సిఫార్సు చేయబడింది. ఈ చర్చాగోష్ఠి నేటితో సమాప్తమయింది.

చేతివృత్తుల సహకారోద్యమం వేగంగా వ్యాపిస్తున్నది గనుకనూ, యీ సహకార సంఘాలు తయారుచేసే వస్తువులను ఎప్పటికప్పుడు విక్రయించే సౌకర్యాలను ఏర్పాటు చేయడం అవసరం గనుకనూ, యిటువంటి విక్రయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని చర్చాగోష్ఠి ముఖ్యంగా సిఫార్సుచేసింది. మొదట రాష్ట్రస్థాయిలోను ప్రాంతీయస్థాయిలోను యీ విక్రయ సంఘాలను ఏర్పాటు చేయాలనీ, దరిమిలాను వాటిని సమాఖ్యగా సంఘటిత పరచి ఒక జాతీయ మార్కెటింగు వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ వారు సూచించారు.

దక్షిణ ప్రాంతానికి, జిల్లా లేదా ప్రాంతీయ ఫెడరేషన్లను ఏర్పాటు చేసినట్లయితే, వాటిని రాష్ట్రీయ మార్కెటింగు వ్యవస్థలుగా సమీకరించడం అత్యంతగా పెట్టుకోవాలని సూచించడం జరిగింది. ఇవి చేతివృత్తుల సహకార సంఘాలకు ముడి సరుకును సరఫరా చేయవలసి ఉంటుంది. అన్ని రకాల ఉత్పత్తులను అమ్మకంచేయవలసి వుంటుంది. ఉమ్మడి సౌకర్యాలను ఏర్పాటు చేయడం, ప్రచారం సాగించడం, సరుకు నాణ్యాన్ని సూచించే గుర్తులు వేయడం, ప్రోత్సాహక కార్యక్రమాలను కొనసాగించడం, మొదలైన పనులను గూడా యివి సాగించవలసి ఉంటుంది.

మూడు రోజులపాటు సాగిన యీ చర్చా గోష్ఠికి అఖిల భారత ఖాదీ గ్రామోద్యోగ మండలి తాలూకు సహకార సలహాసంఘం అధ్యక్షులు శ్రీ డి. ఏ షా అధ్యక్షత వహించారు.

ఇప్పుడున్న విక్రయశాలల ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయాలనీ, పారిశ్రామిక సహకార సంఘాలలో ఉన్నత్తి అయిన సరుకును కొనడానికి ప్రాధాన్యం చూచేటట్లు వాటిని ప్రోత్సహించాలనికూడా యీ గోష్ఠి సిఫార్సు చేసింది.

విక్రయశాలలు ఉత్పత్తి దశలోనే నాణ్యం తణిఖీకి ఏర్పాట్లు గావించాలి. సరుకు అందగానే నగదు చెల్లించే పద్ధతిని ప్రోత్సహించాలి. అన్ని ప్రభుత్వ విక్రయశాలలూ వీలైనంత త్వరలో పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్యలకు బదిలీ అయ్యేందుకు తగు పరిస్థితులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలి. ఈలోగా, పారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధులకూ యీ విక్రయ శాలల నిర్వహణతో సంబంధం కల్పించాలి.

పారిశ్రామిక సహకార సంఘాలలో లభించే వివిధ రకాల చేతయారీ వస్తువులను గురించి వ్యాపారులకు తెలియజేసేందుకుగాను చేతి వృత్తుల సహకార సంఘాలలో తయారైన సరుకుల అఖిలభారత ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయాలని కూడా యీ గోష్ఠి సిఫార్సు చేసింది. చేతి వృత్తుల సహకార సంఘాల అఖిలభారత గోష్ఠి జరిగే సమయంలో యీ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయాలి.

చేతి వృత్తుల సహకార సంఘాలకు పరపతి సౌకర్యాలను గురించి చర్చించి చేతి వృత్తుల అభివృద్ధికి ప్రత్యేక పారిశ్రామిక సహకార బ్యాంకులు అత్యవసరమనీ, వాటిని ప్రతి రాష్ట్రంలోనూ తెరవాలనీ యీ గోష్ఠి అభిప్రాయం. దక్షిణ ప్రాంతంలో ప్రస్తుత అభివృద్ధి స్థితిని పరిశీలించి, రాష్ట్రస్థాయిలో పారిశ్రామిక సహకార బ్యాంకులను ఏర్పాటు చేయడమే తగిన మార్గమని యీ గోష్ఠి అభిప్రాయపడింది.

పరిశ్రమలకు ప్రభుత్వం చేసే సహాయం వివిధ రాష్ట్రాలలో విభిన్న రీతులుగా వుందనీ, చేతి వృత్తుల సహకార సంఘాలకు అది తగదనీ యీ గోష్ఠి పేర్కొంది. అందువల్ల ఇప్పుడు ప్రభుత్వ సహాయం పొందుతున్న పరిశ్రమలను గురించి పరిశీలన జరిపేందుకు ఒక కమిటీని నియమించాలని యీ గోష్ఠి అఖిలభారత చేతి వృత్తుల సంస్థను కోరింది.

ఇక సహకార విద్య విషయంలో ముందు ప్రారంభ విద్య తగినంత గరపాలనీ, దరిమిలాను అడపా దడపా పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేయాలనీ చర్చా గోష్ఠిలో సిఫార్సు చేయబడింది. చర్చా గోష్ఠులను రాష్ట్రస్థాయిలోను, అనువైన యితర స్థాయిలోను ఏర్పాటుచేస్తూ ఉండాలి.

చేతిపని వారి నిమిత్తం ప్రాంతీయ భాషలలో అనువైన వాఙ్మయాన్ని తయారు చేయాలి. ప్రయోగాత్మక శిక్షణ యివ్వడానికీ, చేతి వృత్తులలో సహకారంవల్ల కలిగే సౌకర్యాలను ఎరుక పరచడానికీ నమూనా పైటీలను ఏర్పాటు చేయవచ్చును.

చేతి వృత్తుల సహకార సంఘాలకు యిచ్చే ఋణాలపై మొదటి 3 ఏళ్ళపాటు వడ్డీ పుచ్చుకోకూడదని ఋణం పుచ్చుకున్న 3 ఏళ్ళ తర్వాత నే వసూళ్ళు ప్రారంభించాలనీ చేతివృత్తుల సహకార సంఘానికి యివ్వదగు ఋణ పరిమితిని పెంచడానికి అధికారం ఉన్న ఉద్యోగులు అవసరమైనప్పుడు ఆ పరిమితిని పెంచడంలో కొంత ఉదారత చూపాలనీకూడా సిఫార్సు చేస్తున్నది.

అహోజా హత్యకేసులో తీర్పు?

బొంబాయి, మార్చి 9

బొంబాయి హైకోర్టు జడ్జి షెలాట్ ప్రేమ్ అహోజా హత్యకేసులో కమాండర్ కె. ఎమ్. నానావతినిదోషిగానిర్ణయించాడు. ఈతనికి జన్మఖైదు విధించాలని ప్రతిపాదించాడు

ఈ రిఫరెన్స్ కేసును విచారిస్తున్న హైకోర్టుడివిజన్ బెంచిలోని రెండవ జడ్జి నాయక్ తన తీర్పును ఇస్తుండగా నేటి కోర్టు సమావేశం ముగిసినది. ఈతని తీర్పుతర్వాతనే కోర్టుధిక్కారకేసులో ఇచ్చే ఉత్తర్వు పూర్తికాగలదు.

కొత్త రైసుమిల్లులకు పర్మిట్లు

హైదరాబాద్, మార్చి 9

1958 రైసు మిల్లుల పరిశ్రమ-రెగ్యులేషన్-చట్ట నిబంధనలలోని 5 వ విభాగంక్రింద కొత్తగా రైసుమిల్లులు స్థాపించటానికిగాని, మూలపడిన వాటిని తిరిగి సాగించుకోటానికిగాని పర్మిట్లను ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వం హక్కు కలిగివుంది. ఇకనుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్మిట్లుఇచ్చేపై అధికారాన్ని రాష్ట్ర సివిల్ సప్లైల కమిషనరు కూడా ఇస్తూ కేంద్రప్రభుత్వము ఉత్తర్వుజారీచేసింది.

ఉన్నత పదవులలో ఉన్నవారిపై చేయబడే అవినీతి ఆరోపణలు

అసలు ఆరోపణల నైజమేమిటో తెలియనిది ప్రభుత్వం ఎట్టిచర్యల తీసుకొనజాలదని ప్రధాని శ్రీనెహ్రూ

దేశ్‌ముఖ్ ట్రిబ్యూనల్ ప్రతిపాదనపై ప్రశ్నల పరంపర

కొత్తఢిల్లీ, మార్చి 9

ఉన్నత పదవుల్లో ఉన్నవారిపై చేయబడే అవినీతి ఆరోపణల విచారణకు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ సూచించినటుల శాశ్వత న్యాయ స్థానం ఏర్పాటు ఆచరణ యోగ్యమూ వాంఛనీయమూ కాదని ప్రభుత్వ అభిప్రాయమైనట్టు నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు.

ఒకవేళ్ల ఇట్టి అవినీతి కేసులేమైనా నరిమైనవి ప్రభుత్వదృష్టిలోనికి తేబడే ఎడల వానిని సక్రమంగా త్వరితగతిన విచారణ చేయుటకు తగురీతిగా ఏర్పాట్లు చేయబడగలవని వీరు అన్నారు.

ప్రకాశ్‌వీర్ శాస్త్రి మరోతొమ్మిది మంది వేసినప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధానినెహ్రూ పైవిధంగా తెలిపారు.

ప్రశ్న:- అవినీతి నేరాల విచారణకు ట్రిబ్యూనల్‌ను ఏర్పరచినా దాని ముందుకొన్ని కేసులఉంచగలనని దేశ్‌ముఖ్ అన్నారా? అట్టిట్రిబ్యూనల్ ఏర్పాటుకుముందు ఆతని ఆరోపణలు ఎట్టిచోప్రభుత్వం గ్రహించడానికి ఏమైనా ప్రయత్నించినదా?

సమా;- శ్రీదేశ్‌ముఖ్ ఇట్టికేసుల విచారణకుశాశ్వతట్రిబ్యూనల్ ఉండాలని బహిరంగంగానే అంటూవస్తున్నారు. అట్టిది ఏర్పరచినదానిముందు కొన్ని కేసుల ఉంచుతామన్నారు. దీనిపై ప్రధాని వారితోకొంత ఉత్తర ప్రత్యుత్తరాల నడిపారు. ఆ కేసుల గూర్చి దేశ్‌ముఖ్ ఏమిగూడా తెలుపుటకు సిద్ధంగాలేరు ఇట్టి ట్రిబ్యూనల్ ఏర్పాటుకై రాష్ట్రపతిప్రధానికి ఏమైనా లేఖవ్రాశారా? నెహ్రూ లేదని సమాధానమిచ్చారు.

కుష్‌వంత్‌రాయ్:- ప్రధానితాము దేశ్‌ముఖ్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలన్ సభముందు ఉంచరలుస్తారా?

ప్రధాని వానిని సభముందు పెట్టుటకు వీలులేదన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణలగూర్చి ప్రధానినెహ్రూ ఎట్టి చర్యల తీసుకొన్నారో ప్రకాశ్ వీర్ శాస్త్రి తెలుసుకొనగోరగా ఆతనిపై కొన్ని ఆరోపణలు అందాయని వానిని విచారిస్తున్నామని అన్నారు. అవి నిర్ధారణకానిది ఇప్పుడేఎట్టిచర్యలు తీసుకోడానికి వీలులేదన్నారు.

ఉన్నతోద్యోగాలలో ఉన్నవారిపై వచ్చే ఆరోపణల తగు రీతిగా విచారించుటకు ప్రస్తుత న్యాయ వ్యవస్థలో తగు అవకాశాలు లేవని ఆ ఆరోపణల తీవ్రత దృష్ట్యా కేవలం సాంప్రదాయ బద్ధమైన ప్రస్తుత న్యాయ మార్గాలలో విచారింప బడుటకు మారుగా ప్రభుత్వం ఏమైనా ప్రత్యేక చర్యల తీసుకొన దలుస్తున్నదా? అని హీరేన్ ముఖర్జీ ప్రశ్నించాడు.

ప్రధాని నెహ్రూ ఉద్రేకంతో తగు ఆధారాలు లేక అసలు విషయాలేమిటో తెలియకనే విచారణ చేయుటకు ట్రిబ్యూనల్‌ను నియమించాలనడం సబబుగాలేదన్నారు.

దేశ్‌ముఖ్‌లాంటి వ్యక్తి ఇట్టి అవినీతి ఆరోపణలున్నాయని అంటున్నప్పుడు ప్రజల మనసుల్లో ఏర్పడిన అనుమానాల తొలగించడానికైనా ప్రభుత్వం తగు చర్యల తీసుకోవాలికదా అని హెంబారువా ప్రశ్నించాడు.

శ్రీ నెహ్రూ అతను చేసే ఆరోపణ లేమిటో ఒకటిగూడా తెలియదని అందులో చిక్కుకొన్న వ్యక్తుల పేర్లు తెలువకున్నా వాని వివరాల ఇచ్చినా విచారణ చేయుటకు అస్కారం ఉండగలదన్నారు.

పిఠాపురం ఉపఎన్నిక

హైదరాబాద్, మార్చి 9

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసన సభకు జరుగనున్న ఉపఎన్నికకు డా॥ తణిగెళ్ల సత్యనారాయణమూర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా నెలకొల్పబడినాడు మార్చి 14 వరకు నామినేషనులు దాఖలుచేయాలి.

శ్రీ కాకాని వేంకటరత్నం

హైదరాబాద్, మార్చి 9

రాష్ట్ర శాసనసభ సభ్యుడు కాకాని వెంకట రత్నం కాంగ్రెస్‌లో తిరిగి ప్రవేశింపగోరుతూ ఎ.సి.సి అధ్యక్షునికి లేఖవ్రాశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకి లేఖ వ్రాశారు. ఒక సంవత్సరం దాటింది వీరు కాంగ్రెస్‌ను వదలి. ఏ గ్రూపుకు పార్టీకి చెందని స్వతంత్రునిగా వీరు శాసన సభలో ఉంటూ వచ్చారు.

గుజరాత్‌కు ఒకే మొత్తంలో రు. 50 కోట్ల 55 లక్షలు

బొంబాయి, మార్చి 9

నూతన గుజరాత్ రాష్ట్రం తన రాజధానిని నిర్మించుకొనడానికి వచ్చే పదేండ్లలో బడ్జెటు లోటును సరిపుచ్చుకొనడానికి బొంబాయి రాష్ట్రంనుండి ఒకే తడవ రు. 50 కోట్ల 55 లక్షల పొందనున్నది.

ద్విసభ్యనియోజక వర్గాల విభజన

కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం ఎట్టి సూచనా చేయలేదని ముఖ్యమంత్రి

హైదరాబాద్, మార్చి 9

ద్విసభ్య నియోజక వర్గాల్ని విభజించాలని తన ప్రభుత్వము కేంద్రానికి ఎట్టిసూచనా చేయలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు రాష్ట్రశాసనసభలో శ్రీ సానికొమ్ము కాశిరెడ్డి (కమ్యూ) ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ద్విసభ్య నియోజక వర్గాల్ని విభజించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తాను పత్రికలలో చూశానన్నారు. ఈ విషయమై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వము ఏమైనా వ్రాయవలసినఅవసరము లేదని తాను భావించానన్నారు.

భీమునిపట్నంలో హార్బర్ నిర్మించే ప్రతిపాదన ఏదీ లేదని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అబ్బూరి సత్యనారాయణ రాజు ఒకప్రశ్నకు జవాబిస్తూఅన్నారు.

భీమునిపట్నంమీదుగావిశాఖపట్నం నుండి శ్రీకాకుళంకు రైలు రోడ్డు నిర్మించుమని కూడ తన ప్రభుత్వం కేంద్రాన్ని కోరలేదని మరో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ అబ్బూరి అన్నారు.

నిర్బంధ విద్యా విధానం

విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు శ్రీ పి.మధుసూదనరావు ప్రశ్నకు జవాబిస్తూ నిర్బంధ విద్యా విధానము రాష్ట్రంలో 1,188 గ్రామాలలో అమలు జరుపబడిందన్నారు. ఈ పథకాన్ని విస్తరించాలనే ప్రతిపాదన యిప్పుడు లేదన్నారు. అంతకు కిరణ పొందిన ఉపాధ్యాయుల కొరతయే కారణమన్నారు.

రాత్రి మందిరాలు

సంఘ సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం శ్రీమతి టి.లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకుజవాబిస్తూఆంధ్రప్రదేశ్‌లో కార్మికుల ప్రయోజనార్థము దయరాత్రి విశ్రాంతి గృహాల ఏర్పాటుకు కేంద్ర సంఘ సంక్షేమ శాఖ మంజూరు చేసిందన్నారు. అవి కడప, తిరుపతి, అనంతపురం, రాజమండ్రి, గుంతకల్‌లలో తలకొల్పబడి పనిచేస్తున్నవి.

వాటిలో జరిగే పని ఏమిటని ఒక సభ్యుడు ప్రశ్నించగా శ్రీ కల్లూరు సుబ్బారావు (కాం) సమాధానము చెప్పారు.

పండ్ల పరిశోధనా కేంద్రాలు

వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలోని 10 జిల్లాలలో 17 పండ్ల పరిశోధనా కేంద్రాలున్నవన్నారు. హైదరాబాద్, తిరుపతి, అనంతరాజుపేట (కడప జిల్లా) లలో యీ పదు మూడు కొత్త కేంద్రాల్ని నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్నారు.

ఆరోగ్య మంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఒక ప్రశ్నకు జవాబిస్తూ తిరుపతిలో ఆయుర్వేద కళాశాలను నెలకొల్పాలనే ప్రతిపాదన ఏదీ లేదన్నారు.

సాంఘిక సేవకు ఉపసంఘం

హైదరాబాద్, మార్చి 9

రాష్ట్రప్రణాళికాసలహా సంఘానికి చెందిన సాంఘిక సేవ ఉపసంఘము సభ్యుల జాబితాలో పార్లమెంటు సభ్యుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి పేరుకూడ చేర్చబడింది.

దేశ్‌ముఖ్ ట్రిబ్యూనల్ ప్రతిపాదనపై ప్రశ్నల పరంపర

వివాహములకు

బనారస్, ఇతర చీరెలు పెద్దస్టాకులో వచ్చినవి

నీలకంఠం నరసింలు

బట్టలదుకాణం

కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

ఫోన్: 4077.

A. A.

ఆహారం అంటేనే భయమా మీకు?

పార్యా లెట్స్ మిక్స్చర్

భోజనం తరువాత కల్లే అన్ని రకాల జఠరాయాసాలకు చిరమైన నివారణ కల్గించును.

పి. జె. హ్యూబెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A వయుసినన్న నాయక్ స్ట్రీట్, మద్రాసు-3

CPH 634

తప్పి పోయినది

చుడిబజార్ నివాసి అయిన మాశెట్టి గౌరయ్యగారి కుమార్తె చంద్రకళ అను 11 సం॥ బాలిక, ఎఱ్ఱటి రంగు పచ్చటి లంగా ధరించి యున్న పిల్ల 1-3-60 తేదీన తప్పి పోయినది. ఎవరికయినను కనుపించే యెడల దిగువ అడ్రసుకు అప్పగించేవారికి బహుమతి యివ్వబడును. యీ పిల్లను ఎవరయిన కొన్న యెడల తగు చర్య తీసుకోబడును.

ఇట్లు
గంప నర్సయ్య
చుడిబజార్ దర్గవద్ద
చిల్లర దుకాణము హైద్రాబాద్.

డాక్టర్ అవండి!

మీరు ఇంటివద్ద కూర్చునే పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వం చే రిజిష్టరు కాబడిన కాలేజీ నుంచి డిప్లొమాను పొందవచ్చును.

ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:

INDIAN INSTITUTE OF HOMEOPATHY
(H-30) GoalBagh, Amritsar.

19 వ వారము
జెమినీ వారి

పైగామ్
హిందీ
జియాటాకీస్
మల్లేపల్లి.
ఆటలు: 6-30, 9-30 గం॥
మరియు
చంద్రకాంత్ టాకీస్
రాయ్‌చూర్.
క్రిష్టల్ ప్యాలెస్ టాకీస్
పక్కర్‌నగర్.
నవాబ్ టాకీస్- ఖమ్మంమెట్.
(Bahar)

నేటి రాత్రి
అమియచక్రవర్తి అండ్ మార్సుమూవీస్ సమర్పించు:
అర్ధాంగిని

తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, సుభాశోశే, నాజ్, దుర్గాఖోటే, మొట్పెట్‌రాజా, శివాజి, ఆగా, గోపీకృష్ణ నృత్యం.

నిర్వహణ, దర్శకత్వం: అజిత్ చక్రవర్తి. సంగీతం: వసంత దేశాయి.

ప్రభాత్
హైద్రాబాదు.
మనోహర్
సికింద్రాబాదు.
ఆటలు: 6-30, 9-30 గం॥
(జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్)
(Trupix)

వికారి నామ సంవత్సరం మాఘ శుద్ధదశమి తా॥ 1-3-60 ఆదివారము పూర్తి రాత్రి 7-52 వరకు 9-34 వరకు (శాలివాహన శకము: 20-12-1881 1960 మార్చి 10 గురువారము)

"దెబ్బకు లాభాను గలిగిన పురుషులు లేరెట్లు లోకమున దెవ్వరికిన్ నిరి శాశ్వతంబె" యను పద్య పూరయందు ధీరుడు కలిమి పోకకు నధిపా!

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 మార్చి 10
గురువారము

ఆచార్య సూక్తి ముక్తావళి

స్వతంత్రపార్టీ స్థాపకులు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచార్యులవారు తమ పార్టీ ప్రచారానికి దేశములో పర్యటన గావించుచున్నారు; కొన్ని దినాలక్రింద వారు తెలుగుదేశములోగూడ పర్యటించినారు. ఈ పర్యటనల సందర్భమున వారు గావించుచున్న ప్రసంగాలు చిత్రవిచిత్రములైయున్నవి. వారి శిష్యులైన మున్షీ, మోడీ, మసానీ, మీనన్ ప్రభృతులు గావించుచున్న ప్రసంగాలతో వీనిని పోల్చినప్పుడు స్వతంత్రపార్టీ నాయకులకొక దారిగాని, తెన్నుగాని లేదని వెల్లడియగుచున్నది. కావునే కొంతకాలము క్రింద ఒకానొక సభలో ప్రసంగించుచు శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్‌గారు స్వతంత్రపార్టీ నాయకుల ప్రసంగాలు ఒక బాధ్యత గల రాజకీయ పక్ష ప్రచారానికి తగినట్లుగా లేవనియు, అధికార పక్షమును విమర్శించి, రాజకీయ ప్రయోజనాలను సాధించు పద్ధతిని అవలంబించుట వలన యీ పక్షము బలపడజాలదనియు తెలిపియుండిరి.

భారత నాయకులలో ఆచార్యులవారు అత్యంత మేధావులని కీర్తిగాంచినారు. వారి ప్రసంగాలను ఒక చోట కూర్చినచో అది యొక సూక్తి ముక్తావళి కాగలదు. ఈ సూక్తి ముక్తావళిలో స్వవచన వ్యాఘాతాలు, పరస్పర సంబంధములేని అభిప్రాయాలు స్పష్టముగా గోచరించుచున్నవి. ఏనాటి మాట ఆనాడు మాట్లాడి, పరస్పర విరుద్ధములైన అభిప్రాయాలను ప్రచారము చేయుటలో ఆచార్యులవారిది ఆరితేరిన చేయియను సత్యము భారత రాజకీయాలు గమనించినవారందరికి తెలిసియేయున్నది.

ఆచార్యులవారు భారత విదేశాంగ విధానమును, చైనా విధానమును బలపరచియున్నారు. ఇట్లు చేయుటలో ఆచార్యులవారు దూరదృష్టితో వ్యవహరించి, సరియైన పద్ధతిని అవలంబించినారని చెప్పవచ్చును. కాని వారి ప్రియశిష్యులైన మసానీ ప్రభృతులు లోక సభలో గావించిన ఉపన్యాసాలు ఆచార్యులవారి అభిప్రాయాలకు భిన్నముగానున్నవి. ఈ ఉభయుల అభిప్రాయాలలో స్వతంత్రపార్టీ విధానము యేమిటో తోచుట లేదు. కొంతకాలము క్రింద ఆచార్యులవారు స్వతంత్రపార్టీతో దైవభక్తిని ముడిపెట్టి కొంత ప్రచారము గావించినారు. దైవభక్తి స్వతంత్రపార్టీ నాయకుల గుత్తా కాజాలదు. రాజకీయాలతో దైవభక్తికి యేవిధమైన సంబంధము లేదు. ఐహిక ప్రయోజనాల కొరకు రాజకీయ వేదికపైనుండి భగవంతుని కొల్లగొట్టుట ఆచార్యులవారివంటి పెద్దలు చేయవలసిన పని గాదు. సామ్యవాద విధానాలను ఖండించుటలోను, ధనికవాదమును బలపరచుటలోను ఆచార్యులవారు పుంఖానుపుంఖముగా బాణాలు విసరుచున్నారు. బీదరికమును తొలగించజాలని స్వరాజ్యము వలన ప్రయోజనము లేదనియు, అసంఖ్యాకులైన బీద ప్రజానీకము యొక్క అభ్యుదయము కొరకు కృషిజేయుటయే స్వరాజ్యము యొక్క ప్రధాన ఆశయమనియు గాంధీజి పలుమారు ఉద్ఘాటించియుండిరి. గాంధీజికి అత్యంత ఆప్తులైయుండిన ఆచార్యులవారు యీ నాడు ధనికవర్గ రక్షణకే కంకణము గట్టుకొని, కాంగ్రెస్ విధానాల మీద దుమ్మెత్తిపోయుట అత్యంత శోచనీయము. ఆచార్య సూక్తి ముక్తావళిలో బీదలపట్ల సానుభూతి యేపుటయందును కనుపించుటలేదు.

ఆచార్యులవారి బుద్ధి మిక్కిలి సున్నితమైనది. కాని హృదయమునకు పని కల్పించక మేధస్సునే ఉపయోగించుచు ఆచార్యులవారు ప్రతి రోజు ఒక క్రొత్త వాదమును లేవదీయుచున్నారు. కేవలము వాదాల వలన, యుక్తుల వలన రాజకీయ పక్షాలు రూపొందజాలవు. నిర్మాణాత్మక దృక్పథములేక అసంఖ్యాక ప్రజల అభ్యుదయమును విస్మరించు రాజకీయ పక్షాలకు మన దేశములో అవకాశము లేదు. సర్దారు వల్లభాయి పటేలుగారు బ్రతికియున్నంత వరకు ప్రతిపక్షముయొక్క ఆవశ్యకత లేకపోయినదనియు, వారు చనిపోయిన తరువాత యీ ఆవశ్యకత కలిగినదనియు, అందు కొరకు తాము స్వతంత్రపార్టీని స్థాపించినామనియు యీమధ్య రాజాజి ఒక క్రొత్త బాణమును విసరినారు. పటేలుగారు మరణించిన యిన్ని సంవత్సరాల తరువాత ఆచార్యులవారికి ప్రతిపక్ష నిర్మాణము గావించు ఆవశ్యకత జ్ఞాపకము వచ్చినది. పటేలుగారి నిర్యాణము తరువాత ఆచార్యులవారు అనేక పదవులను అలంకరించియుండిరి. ఆ సందర్భములో వారికి ప్రతిపక్షమునుగూర్చిన ఆవశ్యకత యెన్నడును జ్ఞప్తికి రాలేదు. గాంధీజి మరణానికి కొన్ని క్షణాలుముందు సర్దారు పటేలు వారిని సందర్శించినప్పుడు, నెహ్రూ విధానాలను బలపరచి, నెహ్రూ నాయకత్వమును అంగీకరించవలసినదని గాంధీజి పటేలుగారిని ఆదేశించియుండిరి. పటేలుగారు తమ అవసానమువరకు ఆ ఆదేశమును శిరసావహించియుండిన సత్యము ఆచార్యులవారికి తెలియనిది కాదు.

ఆచార్యులవారు [illegible] మేధాశక్తిచే, హృదయశక్తిలోపించిన కర్కశమైన తర్కబలముచే, యుక్తులచే వైనయుక్తులు చెప్పి, వాదాలకుగల వాదాలు లేవదీసి బుద్ధికి వినోదము కలిగించు ప్రసంగాలను చేయవచ్చును. ఈ సందర్భములో ఆచార్యులవారి ప్రజ్ఞా వైభవ[illegible]ణ్యము యెవరును కాదనజాలరు. మొదటినుండియు రాజకీయ రంగమున శేముషీబలము ప్రదర్శించు కసరత్తులను గావించుటలో ఆచార్యులవారు ప్రఖ్యాతి గాంచియున్నారు. కాని వ్యవస్థా నిర్వహణలో వారు యెన్నడును శ్రద్ధజూపలేదు; సంస్థలను నడపుటలో వారికి గల అనుభవము శూన్యము. మున్షీ, మసానీ, మోడీ, మీనన్ ప్రభృతుల సమీకరించుకొని పూర్వ రాజప్రముఖుల బలముతో ఆచార్యులవారు జేయుచున్న ఆర్భాటాల వలన, చిటికిమాటికి కాంగ్రెస్‌ను విమర్శించుఉపన్యాసాలవలన దేశానికిగాని, ప్రజలకుగాని యేవిధమైన ఉపయోగము కలుగజాలదు. ఆచార్యులవారి శక్తిసామర్థ్యాలు యిటువంటి కార్యక్రమాలకు వినియోగపడుట సంతాపకరమైన సంగతి. కోట్ల సంఖ్యలో నున్న బీద ప్రజల శ్రేయస్సును గమనించక, కొందరమంది ప్రయోజనాల కొరకు మాత్రమే ఉపయోగపడు రాజకీయ సిద్ధాంతాలకు మన దేశములో యేమాత్రము అవకాశము లేదు.

ఇటీవల హైద్రాబాద్ సాయం కళాశాల తెలుగు సారస్వత సమితి వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. ప్రక్కనున్నవారు సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. గోపాలరావు, శ్రీ పి. వి. నరసింహారావు, (ఎం. ఎల్. ఏ) సంఘ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసయ్య.

ఫిల్ములపై అదనపు సుంకం ప్రతిపాదన

తెలుగు చిత్రపరిశ్రమకు గొడ్డలిపెట్టని శ్రీ సి.వి.ఆర్. ప్రసాద్: 'ఉపసంహరించుకొనక పోతే సినీమారేట్లు పెరుగుతాయి'

హైద్రాబాద్, మార్చి 9

సారథీ స్టూడియోస్ అధినేత సారథీచిత్రాల నిర్మాత అయిన శ్రీ సి.వి.ఆర్. ప్రసాదు 196 - 6. కేంద్రబడ్జెట్‌లో ఫిల్ములపై ఎక్సయిజుసుంకం విధింపునకు తీవ్ర అసమ్మతిని తెలియజేస్తూ ఇలా ప్రకటిస్తున్నారు:

"అనేక పన్నుల భారంతో యిప్పటికే సతమతమవుతున్న ఫిల్ముపరిశ్రమపై ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి మరిన్ని పన్నులు వేయాలనుకోవడం శోచనీయం. ఈ అదనపు పన్నులవలన సినిమాప్రేక్షకులయిన అశేష ప్రజానీకానికి చౌక రేట్లలో వినోదాన్నిచ్చే అవకాశం పోవచ్చునన్నారు. యిక ముందు సినిమా విలాసమైనదికావచ్చునన్నారు. అదీగాక సినిమా పరిశ్రమ శైశవదశలోఉన్న ఆంధ్రప్రదేశ్‌లాటి రాష్ట్రంలో ఈదెబ్బను తట్టుకోవడం మరీకష్టం.

అందువలన ఆంధ్ర ఫిల్ము నిర్మాతల తరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోక్యం కలిగించుకొని ఈవిషయాన్ని పునఃపరిశీలించవలసిన ఆవశ్యకతను కేంద్ర ఆర్థికమంత్రికి నచ్చజెప్పాలని కోరుతున్నాను. ఈ విషయంలో బెంగాల్. ముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయ్ మార్గాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అనుసరించి ఈవిషయమైరాష్ట్రప్రజలు నిర్మాతల భావాన్ని కేంద్రానికి నివేదించగలరని ఆశిస్తున్నాను.

ఈ కొత్తపన్ను వలన దక్షిణ దేశానికి మరీ ఎక్కువనష్టం ఉంటుంది. ప్రతి చిత్రానికీ దినవలన 60 వేల రూపాయల అదనపు ఖర్చుఅవుతుంది. తమిళ చిత్రం అయితే (15000 అడుగులకు ఎక్కువ ఉంటుంది గనుక) ఈఅదనపు భారం లక్షరూపాయలవరకుఉంటుంది దీనివలన చలన చిత్రాలనిడివి తగ్గగలదని కొందరు చెప్పవచ్చు. కాని నాలుగంటల వినోదానికి అలవాటుపడిన ప్రజలపై ఈఆకస్మిక మార్పు ద్వారా మంచిసంస్కరణ అయినా తేకూడదు. అలాంటి సంస్కరణ జరిగేముందు ప్రజలు అందుకు సిద్ధంగా ఉండాలి.

తెలుగు చిత్రాలకు సంబంధించినంత వరకూ ఈఅదనపు పన్ను మరీఇబ్బందికరమయినది. చిన్న చిన్న నిర్మాతలు ఇప్పుడు రంగము నుండి తప్పుకోవలసి వస్తుంది. ఇప్పుడిప్పుడే వస్తున్న తెలంగాణ నిర్మాతలు వెనక్కు పోవచ్చు. అందువలన తెలుగుసినిమా పరిశ్రమకు ఇది ప్రతిబంధకమైనది.

శ్రీ మురార్జీ దేశాయి ఫిల్ము పరిశ్రమ విజ్ఞప్తుల్ని పాటించకుంటేనిర్మాతలు ఈభారాన్ని డిస్ట్రిబ్యూటర్లు ప్రదర్శకులపై రుద్దుతారు. వారు ప్రేక్షకులపై రుద్దుతారు. ఫలితంగా రేట్లు పెరుగుతాయి."

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

మరికొన్ని ప్రాంతాలకు విస్తరణ

న్యూఢిల్లీ, మార్చి 9

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం యింకా అమలుజరుగనటువంటివన్నీ, కాగా యజమానులు ఇదివరకే ఈపథకానికి ప్రత్యేక చందా చెల్లిస్తున్నటువంటివన్నీ ప్రాంతాలకు ఈ పథకాన్ని విస్తరింపజేసే కార్యక్రమానికి ఇప్పుడు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. పథకం అమలు జరగని ప్రాంతాలలోని యజమానులు, వేతనాలక్రింద చెల్లించే మొత్తంలో ముప్పావుశాతం ప్రత్యేక చందాగా చెల్లించాలనీ, పథకంఅమలు జరిగిన తర్వాత చందాను ఒకటింబావు శాతానికి పెంచాలనీ చట్టంలో నిర్దేశించబడింది. భీమా చేసుకున్న వ్యక్తులకు హాస్పటలు సౌకర్యాలు ఇతరసౌకర్యాలు తగినంతగా కల్పించాలనే ప్రతిపాదనకు కూడా అత్యధిక ప్రాధాన్యము యిస్తారు. భీమాచేసుకున్న పనివారినిమిత్తం ప్రత్యేకంగా ఆసుపత్రులను నిర్మించే కార్యక్రమం త్వరితముగా సాగించబడుతుంది.

ఉద్యోగుల ప్రభుత్వభీమాసంస్థ ఈ వేళ యిక్కడ సమావేశమై ఈ నిర్ణయాలు చేసింది. భీమాచేసుకున్న వ్యక్తుల కుటుంబాలకు మొదట పరిమితముగాను, తర్వాత పూర్తిగాను వైద్య సౌకర్యాలు కల్పించాలని కూడా ఈ ఉద్యోగుల ప్రభుత్వభీమా సంస్థ నిర్ణయించింది. ఉభయ వ్యాధిగ్రస్తులకు యిప్పటివలె 6 నెలలపాటు మాత్రమే గాక ఇంకా ఎక్కువకాలంసౌకర్యాలు కల్పించాలని కూడా నిర్ణయించడంజరిగింది.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం

హైదరాబాద్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి ఈక్రింది తెలుగుపుస్తకాలు కొత్తగా కొనబడినాయి:

భాష: చందమామ. ఎన్.ఆర్. చిరుజీవులు: దామోదర రెడ్డి యన్., భగ్నతొండ నాటకము: గంగాధరయ్య, రాజతరంగిణి: మూలం- కల్హణుడు, అనువాదం-రెండుచింతల లక్ష్మీనరసింహ శాస్త్రి, రఘువంశము: లక్ష్మీనరసింహం సి. యుద్ధఖయిదీ: మూలం-- మావోవసంత్-అనువాదం- డి. హనుమంతరావు, తెలుగుపుస్తకాల వర్గీకరణము-నాగభూషణం పి., భక్త తుకారామ్ ప్రతాపరెడ్డి యన్., అమెరికా కాపిటలిజం: స్టెర్న్, ఫ్రెడరిక్ మాక్స్‌టన్ వర్గరహిత సమాజం.

ఉద్యోగుల వైఖరి మారనిదే కొత్త పథకం విజయవంతం కాదు

అధికార వికేంద్రీకరణ అమలుపై శాసనసభలో పలువురు సభ్యుల విమర్శ

హైద్రాబాద్, మార్చి 9

నేడు శాసనసభలో రు. 6,00,29,400 వరకూ గల స్థానిక స్వపరిపాలన, కమ్యూనిటి అభివృద్ధి ప్రాజక్టులు, జాతీయ వికాస సేవా, స్థానిక అభివృద్ధి పనుల బడ్జెట్ పద్దులపై రెండోరోజున చర్చ కొనసాగినప్పుడు పాలక కాంగ్రెసు, ప్రతిపక్షాల సభ్యులు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కార్యక్రమంక్రింద ఏర్పాటు చేయబడిన జిల్లా పరిషత్తుల వివిధ స్థాయీసంఘాల అధ్యక్షులుగా కలక్టర్లు ఎక్సుఅఫీషియో అధ్యక్షులుగా ఉండరాదనీ, ఎన్నికైన ప్రతినిధులే అధ్యక్షులుగా ఉండాలనీ అన్నారు.

అదేవిధంగా అన్నిపార్టీలకూచెందిన మరికొందరు సభ్యులు గ్రామపంచాయితీలకు బహిరంగ ఓటింగ్ విధానానికి మారుగా రహస్యఓటింగు విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. (ఆంధ్రప్రాంతంలో యీ బహిరంగ ఓటింగు విధానం అమలులో ఉంది.)

అధికారుల దృక్పథంలో మార్పు రానిదే అధికార వికేంద్రీకరణ కార్యక్రమం విజయవంతం కాదని ఒక కాంగ్రెసు సభ్యుడన్నారు.

శ్రీ వి. రామారెడ్డి (కాం). కలెక్టర్లు జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల ఎక్సుఅఫీషియో అధ్యక్షులుగా ఉండరాదన్నారు.

శ్రీ దూర్వాసుల వెంకటసుబ్బారావు (కమ్యూ), ప్రణాళికాకార్యక్రమాలు మంచివే అయినా వాటిని అమలు జరపడం లోప భూయిష్ఠంగా ఉందన్నారు. వివిధ పథకాల అమలులో జాప్యానికి పరిపాలనా కార్యక్రమమే కారణమన్నారు. ఆర్థికసలహాదార్లు అనవసరమన్నారు. జిల్లాలలో జాయింటుకలక్టర్లను నియమించే ప్రతిపాదనతాను ఆమోదించజాలనన్నారు, పంచాయితీ ఎన్నికలలో రహస్య ఓటింగు విధానాన్ని అమలు జరపాలన్నారు.

శ్రీ కల్లూరు సుబ్బారావు (కాం). స్థాయీసంఘాల నిర్ణయాలను సమీక్షించడానికి జిల్లాపరిషత్తులకు అధికారాలుండాలన్నారు.

స్వతంత్రసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిజమైన అధికార మేధి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకంక్రింద ప్రజాప్రతినిధులకు సంక్రమింపజేయబడలేదన్నారు. మారిన వ్యవస్థకు అనుగుణంగా పరిపాలనా యంత్రాంగాన్ని సరిజేస్తేగాని యీ పథకం విఫలం కావచ్చునన్నారు. హైద్రాబాద్, సికింద్రాబాదు కార్పొరేషన్లను విలీనంచేయాలన్నారు.

శ్రీ ఎన్. కె. లింగం (కాం). పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులలో హరిజనులకు జనాభానుబట్టి మరింతప్రాతినిధ్యంయిస్తామన్నారు.

శ్రీ కొత్తపల్లి పున్నయ్య (కాం). జిల్లాపరిషత్తు అధ్యక్షులు పూర్తికాలం పనిచేయాలిగనుక వారికి గౌరవభృతి ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ కాశీరాం (కాం). షెడ్యూలు ట్రైబ్సు ఆర్థిక పరిస్థితి చాల హీనంగా ఉన్నందున వారికి గృహవసతి తదితర సౌకర్యాల్ని కల్గించాలన్నారు.

శ్రీ రంగనాథరావు (కమ్యూ). పాలకపార్టీ కాంగ్రెసుకు మెజార్టీఉన్న మునిసిపాలిటీలలో నీటి సరఫరా పథకాలను అమలుజరిపి పౌరసౌకర్యాల్ని కల్గించి పక్షపాతం చూపుతున్నదన్నారు.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు (కాం). ఉద్యోగులవైఖరిలో మార్పువస్తేనే ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కార్యక్రమం జయప్రదం అవుతుందన్నారు.

శ్రీ టి. జి. తిమ్మయ్యశెట్టి (కాం) ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్తులకు అప్పగించాలన్నారు.

శ్రీ చిన్నమనేని రాజేశ్వరరావు (కమ్యూ) స్థానికాభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన మొత్తాలు సకాలానికి ఖర్చవక మిగిలి పోతున్నవన్నారు.

శ్రీ డి. హనుమంతరావు (కాం) వికేంద్రీకరణ పథకాన్ని జయప్రదంగా అమలు జరపడంలో తలెత్తే యిబ్బందుల్ని ఎలా పరిష్కరించాలో ప్రభుత్వానికి సలహా యివ్వడానికై రాష్ట్ర లేకజిల్లా స్థాయిలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ బత్తిన సుబ్బారావు (కాం) అన్ని తాలూకా కేంద్రాలలో వృత్తి పాఠశాలల్ని తెరవాలన్నారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర) ప్రభుత్వ పన్నుల విధానాన్ని పునఃపరిశీలించాలన్నారు.

శ్రీ తేతలి లక్ష్మీనారాయణరెడ్డి (కాం) దేశంలోని పరిస్థితులు ఒకే విధంగా ఉండనందున స్థానిక అవసరాలు, పరిస్థితుల్నిబట్టి కార్యక్రమములో సర్దుబాట్లు చేసుకొనే అవకాశం ఉండాలన్నారు.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు (కాం) బ్లాక్ ప్రాంతాలలో సరైన ఉద్యోగులనే నియమించాలన్నారు. బి.డి.ఓ.లు తదితరులు స్థానిక ప్రజలతో కలసిపోయి వారిని అర్థంచేసుకోవాలన్నారు.

శ్రీ మందపాటి నాగిరెడ్డి (కమ్యూ) ప్రభుత్వం బ్లాకుకు రు. 12 లక్షల్ని కేటాయించినా అభివృద్ధి పనులకు నిజంగా లభించే మొత్తం చాల తక్కువన్నారు. నిధులు దుర్వినియోగపరచబడుతున్నవన్నారు.

నిన్న శ్రీ కె.ఎల్. నరసింహారావు (కమ్యూ) చర్చను ప్రారంభిస్తూ అభివృద్ధి పనులకు కేటాయించిన మొత్తంలో అధికభాగం ఉద్యోగులక్రింద ఖర్చవుతున్నదన్నారు. పంచాయితీ ఎన్నికలలో మంత్రులు జోక్యం కలిగించుకొంటున్నారన్నారు.

శ్రీ దిరిశాల వెంకట రమణారెడ్డి (కాం) స్థానికాభివృద్ధిపనులకు డబ్బు కేటాయించేటప్పుడు వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

శ్రీ సి. వెంకటరెడ్డి (కమ్యూ) స్థానికాభివృద్ధిపనుల అమలులో అధికార్ల జోక్యం ఉంటున్నదన్నారు.

శ్రీ గోపిడి గంగారెడ్డి (కాం) కోరం లేక శాసనసభా కార్యక్రమాలు నిలిచి పోవడాన్ని ప్రస్తావించి ప్రభుత్వోద్యోగులు అసమర్థులని ఫిర్యాదు చేసే శాసనసభ్యులే అలా పనిచేస్తున్నారేమి అని కొందరు ప్రభుత్వోద్యోగులు తనతో అన్నారన్నారు.

శ్రీ బీశెట్టి అప్పారావు (స్వతంత్ర) ప్లానింగ్, స్థానికాభివృద్ధి శాఖల్ని విలీనం చేయాలన్నారు.

శ్రీమతిఆరుట్లకమలా దేవి (కమ్యూ) అనేక పంచాయతీ కమిటీలకు ఎన్నికలు జరగలేదన్నారు. పాలక పార్టీ అభ్యర్థులు ఓడిపోతారని తెలిస్తే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని ఎన్నికల్ని నిలిపి వేసిందన్నారు. స్త్రీలను కూడ సీనియారిటీ ప్రకారం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా ప్రొమోట్ చేయాలన్నారు.

శ్రీ బాగారెడ్డి (కాం) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకం విజయవంతం కావాలంటే ఉద్యోగుల వైఖరి మారాలన్నారు. తెలంగాణలో వివిధ శాఖలమధ్య సమన్వయ భావం లేక పనినష్టపడుతున్నదన్నారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాం) ప్రజల విరాళాలు లేకుండానే స్థానికాభివృద్ధిపనుల్ని చేపట్టాలన్నారు.

శ్రీ కోదాటి రాజమల్లు (కాం) నిధులు దుర్వినియోగపరచబడుతున్నవని ఆరోపించి ఆదిలాబాద్ జిల్లా చిన్నూరు తాలూకా సేవారి పథకాన్ని ఉదాహరించారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి రేపు చర్చకు జవాబిస్తారు.

పారిశ్రామిక సంస్థలకు అప్పులు

జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ రూపొందించిన కొత్త పథకం

న్యూఢిల్లీ, మార్చి 9

పునరుద్ధరణ, ఆధునికీకరణ కార్యక్రమాలను త్వరితంగా సాగించేందుకు వత్తివస్త్రాల మిల్లులకూ, జనపనార మిల్లులకూ రూ. 10 లక్షల వరకూ అప్పులిచ్చేందుకు జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఒక కొత్త పథకాన్ని రూపొందించింది.

నిర్ణీత పరిశ్రమలలో యంత్రాల పునరుద్ధరణ, ఆధునికీకరణ కార్యక్రమాలకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఆర్థిక సహాయం చేసేందుకు యీ సంస్థ రూపొందించిన రెండు యితర పథకాలతోబాటు యిది కూడా అమలులో వుంటుంది.

ఈ కొత్త పథకం క్రింద మంజూరు చేసే అప్పులకు జ్యాంకు అడ్వాన్సులకు వలెనే మిల్లు యజమానులు ప్రామిసరీ నోటు వ్రాయాలి. అంతే మొత్తానికి తనఖాలు పెట్టాలి లేదా హామీలు చూపాలి. ఈ అప్పును అయిదు సమాన వాయిదాలలో చెల్లించాలి. అప్పు మొత్తాన్ని పూర్తిగా తీసుకున్న రెండు సంవత్సరాల అనంతరం మొదటి వాయిదా చెల్లించాలి.

జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ రూపొందించిన దీర్ఘకాలిక ఆర్థిక సహాయ పథకం క్రింద యింతవరకూ 27 వత్తివస్త్రాల మిల్లులకూ, 24 జనపనార మిల్లులకూ యంత్రాల పునరుద్ధరణ, ఆధునికీకరణ కార్యక్రమాలకు మొత్తం దాదాపు రూ. 12.5 కోట్ల అప్పులు మంజూరు చేయబడ్డాయి. అందులో రూ. 5 కోట్ల మొత్తాన్ని అప్పుడే ఆ మిల్లులు తీసుకున్నాయి.

వీటికితోడు, యంత్రాల పనిముట్ల పరిశ్రమల విస్తరణ ప్రణాళికలకుగాను యీ సంస్థ మొత్తం రూ. 35 కోట్ల విలువైన రెండు అప్పులు మంజూరు చేసింది.

దీర్ఘకాలిక ఆర్థిక సహాయ పథకం క్రింద మంజూరు చేసే అప్పులను 15 సాలుసరి వాయిదాలలో చెల్లించాలి. పూర్తి అప్పు మొత్తం తీసుకున్న 18 నెలల అనంతరం మొదటి వాయిదా చెల్లించాలి. ఈ అప్పులు పుచ్చుకునే వ్యాపార సంస్థ, స్థిరాస్థులను యీ అప్పుకు హామీగా యీ సంస్థకు తనఖా పెట్టాలి.

స్వల్పకాలిక ఋణాలు

దీర్ఘకాలిక ఋణాలకు తోడు యీ సంస్థ స్వల్పకాలిక ఋణాలను కూడా మంజూరు చేస్తోంది. ఈ పథకం క్రింద, ఒక్కొక్క కంపెనీకి మంజూరు చేసే అప్పు మొత్తాన్ని రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు యీ మధ్యనే పెంచారు. ఈ పథకం క్రింద యింతవరకూ అయిదు అప్పులు మంజూరు చేశారు. మరికొన్ని దరఖాస్తులు పరిశీలించబడుతున్నాయి.

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం

ప్రజలకు, ప్రభుత్వానికి శ్రీ కొత్తూరుసీతయ్యగుప్త విజ్ఞప్తి

హైద్రాబాద్, మార్చి 9

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సమితి అధ్యక్షులైన వాణిజ్య ప్రముఖులు శ్రీకొత్తూరు సీతయ్యగుప్త, (ఎం. ఎల్. ఏ). ఇలా వ్రాస్తున్నారు.

"అమరజీవి పొట్టి శ్రీరాములు 59వ జన్మదినోత్సవము మార్చి 16వ తేదీన జరుగుతుంది. ఆయన ఆత్మార్పణమువలన ఆంధ్రప్రదేశ్ కు శంకుస్థాపనము జరిగింది. అందువలన భాషా రాష్ట్రోద్యమమువలన హింసాత్మక చర్యలు జరగకుండా నిరోధించబడింది.

అలాంటి మహనీయుని స్మారకార్థము శ్రీరాములు స్మారక సమితి వారు అనాథాశ్రమాలు, భిక్షుక గృహాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు మున్నగువాటిని నెలకొల్పాలని నిర్ణయించారు.

అందువలన మార్చి 16న సభలు జరిపి మురికి పేటల పరిశుభ్రత, నూలు వడుకుట, కమ్యూనిటీ విందులవంటి నిర్మాణ కార్యక్రమాల్ని దేశప్రజలు జరపాలని కోరుతున్నాను. మార్చి 16న ప్రతిపటా అమరజీవి జన్మదినోత్సవానికి సెలవుమ ప్రకటించాలనీ, అసెంబ్లీ హాలుముందు అమృత శిలుని స్మారక చిహ్నముగా ఒక కంచు విగ్రహాన్ని నెలకొల్పాలనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

అణువిద్యుత్తు యంత్రాగారాలనిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 9

రష్యా మంత్రిమండలి ఆధ్యక్షుడైన ఏర్పాటైన అణుశక్తి వినియోగమండలి అధిపతి ప్రొఫెసర్ బి. ఎస్. ఎమెలియనోవ్ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గము ఇండియాకు వచ్చి అణుశక్తి కమిషను తాలూకు కర్మాగారాలను, పరిశోధనా సంస్థలను వైజ్ఞానిక సాంకేతిక సంస్థలను అనేక పారిశ్రామిక కర్మాగారాలను సందర్శించింది. అణువిద్యుత్తు యంత్రాగారాలకు డిజైన్లు రూపొందించి వాటిని నిర్మించడములోను యితర విధాల అణుశక్తిని శాంతియతంగా వినియోగించడములోనురష్యా-ఇండియాలుఅన్యోన్యము సహకరించుకోవాలని సూత్రప్రాయంగా అంగీకరించబడింది. భారతీయ అణుశక్తి సంస

రాజకీయ బాధితుల పిల్లలకు సౌకర్యాలు

ఉప ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 8

ఉప ముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి నిన్న శాసన సభలో ఒక ప్రశ్న కు జవాబిస్తూ 1959-60 విద్యా సంవత్సరంనుండే తెలంగాణ రాజకీయబాధితులపిల్లలు, వారిపిల్లలకు విద్యా సౌకర్యాల్ని కల్గించే పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినదన్నారు:

జాతీయోద్యమంలో పాల్గొన్న వారికి వీలయినప్పుడెల్లా కమ్యూనిటీ అభివృద్ధివనిలో కొన్ని పదవులలో నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినదన్నారు.

ఆంధ్రప్రాంతంలోని రాజకీయ బాధితులకు యింతవరకూ 19,588ఎకరాల భూమి కేటాయించబడిందన్నారు వారినిజ్ఞప్తిపై ఆభూముల్ని అమ్ముకోడానికీ, యితరత్రా వాటిని వినియోగించుకోడానికి అవకాశ మివ్వబడిందన్నారు.

కడపజిల్లాలో మినహా రాజకీయ బాధితులకు భూములిచ్చే పని యింకా పూర్తి కాలేదని ఉప ముఖ్యమంత్రి అన్నారు. భూమికావాలనే సుమారు వెయ్యి దరఖాస్తులు ప్రభుత్వం ముందున్నవన్నారు.

రెవిన్యూ పద్దులపై చర్చకు జవాబిస్తూ రాజకీయ బాధితులకు భూమి యిచ్చినతరువాత అక్రమంగా ఆక్రమించుకొన్న వారిని తొలగించి ఆ భూమినిపొందటంలో వారికి కొత్తగా "భూ మి స మ స్య" ఎదురయినదని మంత్రి అన్నారు.

ప్రివిలేజి కేసులపై అసెంబ్లీ నిర్ణయం

ప్రివిలేజీల కమిటీ సభ్యుడు శ్రీ ఎస్.కె.వి. కృష్ణావతారం నిన్న శాసన సభలో శ్రీమతి వాణి రమణారావు కేసు, దక్కన్ క్రానికల్ కేసు, ఎస్.వి.కె. ప్రసాద్ జి. గోపాలరెడ్డి కేసుల్ని పరిశీలించవలసిందిగా సభలో ప్రతిపాదించారు.

సభ వాణిరమణారావుకేసు. ఎస్.వి.కె. ప్రసాద్, జి.గోపాలరెడ్డికేసుల్ని ముగింప జేయాలని నిర్ణయించినది. అయితే "దక్కన్ క్రానికల్" కేసులో రాజ్యాంగసంబంధమైనఅంశం యిమిడి ఉన్నందున దానిని మార్చి 22 కు వాయిదావేసి ప్రతిపక్ష నాయకుడు, ప్రివిలేజీల కమిటీ అధ్యక్షుడైన శ్రీ కొండాలక్ష్మణ్ చర్చలో పాల్గొనే అవకాశం కల్పించాలని స్పీకర్ అన్నారు.

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

1960 మార్చి 11 శుక్రవారం

ఉ: * 6-30 సుప్రభాత్ (భ), 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 పద్మ సోమేశ్వరరావు: వీణ 7-40 గాంధీచర్చ 8-00 ఆం.వా, 8-15హిం-వా, 8-30 గోవిందరావ్ దంతాలే: ఖయాల్ లలిత్ 8-45 ప్రసారసమాప్తి.

11-00 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండి రిలే) 11-30 ప్రసార సమాప్తి.

మ: * 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే) 1-00 హిందీలో ప్రత్యేక కార్యక్రమం 1-30 ఎమ్.వి. సంపత్ కుమార్, భజన్ 1-50 తె. వా. 2-00 క్లారినెట్: నిలయ విద్యాంసుడు 2-10 ఉ.వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా: * 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ఇంద్ర సభ సంగీత నాటిక (ఉర్దూ) 7-00 తె. వా, 7-15 గాంధీచర్చ (హిందీ) 7-30 మద్రాస్ వలె 9-00 ఆం. వా, 9-15 ఉ.వా, 9-30 తథాస్తు, నాటిక 9-45 గోవిందరావ్ దంతాలే: ఖయాల్ కల్యాణ్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

11-00 హైద్రాబాదు ఎ వలె, 11-30 ప్రసారసమాప్తి.

మ:* 12-30 హైద్రాబాద్ ఎ వలె 1-00 కర్ణాటకసంగీతము 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 గాత్ర సంగీతం (భ), 2-20 వలె పద్మ సోమేశ్వరరావు: వీణ 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా:* 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 సరళాదేవి: లలిత్ సంగీత్ 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రాష్ట్ర వార్తలు

ఆదిలాబాదు

వేలాది యాత్రికులు మహాశివరాత్రి సందర్భంలో బాసార్ వద్దచేరి సరస్వతీదేవికి ప్రార్థనలు చేశారు. దేశంలోగల రెండు సరస్వతీ దేవాలయాలలో యిదొకటి. రెండవది కాశ్మీరులోఉంది. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనంలో జిల్లాలోని అన్నిశాఖలూ పాల్గొన్నవి. జిల్లా పశు ప్రదర్శనంకూడ ఏర్పాటుచేయబడింది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీపి.నర్సారెడ్డి జిల్లా పశుప్రదర్శనాన్ని ప్రారంభించారు. నిర్మల్ డిప్యూటీ కలక్టర్ రాజారాంకరణ్ బహుమతి ప్రదానం కావించారు.

రాజమండ్రి

దేశమంతటితోబాటు రాజమండ్రి స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు 44 గురు కూడ సమ్మె చేస్తున్నారు. గుమస్తాలు, కేషియర్లు, వాచ్‌మన్‌లు అంతా సమ్మె చేసినా పర్యవేక్షక సిబ్బందితో బ్యాంక్ పని కొనసాగించబడుతున్నది. సమ్మె కాలంలో బ్యాంక్ పనిగంటలు ఉదయం 10 నుండి 12 గంటలవరకూ పరిమితం చేయబడినవి.

విజయవాడ

విజయవాడ ఆంధ్రాలయ లాకళాశాల ప్రిన్సిపాల్ డి.కార్డన్ శ్రేయోరాజ్యవైతిక సమస్యల్ని గురించి రోటరీ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ పోలీసు రాజ్యంనుండి శ్రేయోరాజ్యానికి రాజకీయ ఆర్థిక వ్యవస్థలో ఒక దేశం పరిణతం కావడం సహజమని ఆయనన్నారు. శ్రీ ఆర్. వి. రాఘవరావు అధ్యక్షత వహించారు.

మాటూరు

ఆలేరు ప్లాకు ప్రాంతంలోని మాటూరు గ్రామ రైతులు స్వయం కృషివలన మూడుమైళ్ళపంటకాల్వను త్రవ్వుకొన్నారు.

రంగాపూరులో హత్య

హైద్రాబాద్, మార్చి 9

నాగరకర్నూలు తాలూకా రంగాపూర్‌కు చెందిన సలియా అను లంబాడా తనతల్లితో బికియా అను మరో లంబాడా అక్రమసంబంధాన్ని కలిగి ఉన్నాడన్న అనుమానంతో కత్తితో పొడచించంపి తాను పోలీసులకు పట్టుబడ్డాడు.

రాష్ట్రంలోనువ్వులపంట

హైద్రాబాద్, మార్చి 9

1959-60 మూడవ అంచనా నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో నువ్వుల పంట 577900 ఎకరాల విస్తీర్ణంలో వేసినట్లు తెలుస్తోంది. గత సంవత్సరం ఇదే కాలంలో యీ పంట క్రింద వున్న భూమి విస్తీర్ణం 586200 ఎకరాలు. అంటే నిరుటిమీద ఈయేట విస్తీర్ణం 1 శాతం తగ్గింది. ఇదే పంట గత ఐదు సంవత్సరాలకు సగటున చూస్తే 5,98,600 ఎకరాలలో వేయబడింది. దీనినిబట్టయితే 3 శాతంవరకు తక్కువవుతోంది.

ఈ పంట తూర్పు గోదావరి, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, హైద్రాబాదు, నిజామాబాదు, నల్లగొండ, వరంగలు, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో నిరుటిమీద ఎక్కువ విస్తీర్ణంలోనూ, కర్నూలు తప్ప మిగతా జిల్లాలన్నిటిలో తక్కువ విస్తీర్ణంలోనూ, కర్నూలులో మాత్రం అదే విస్తీర్ణంలోనూ వేయబడినట్టు అంచనా కట్టబడింది.

అక్కడక్కడ కొన్ని చోట్ల తప్ప మొత్తం రాష్ట్రమంతా పంట పరిస్థితి సంతృప్తికరంగా వున్నట్టు తెలుస్తోంది. కృష్ణా జిల్లాలోని కొన్ని భాగాలలో ఎక్కువ వర్షాలవల్లను, గుంటూరు, కడప, జిల్లాలలో సరిగా వర్షాలు లేకపోవటం మూలముగాపంట బాగాదెబ్బతిన్నది.

ఈ సంవత్సరం నువ్వుల ఉత్పత్తి 41,700 టన్నులు వుండవచ్చని అంచనా వేయబడింది. నిరుటి ఉత్పత్తి 48,700 టన్నులు. నిరుటిమీద ఉత్పత్తి 14 శాతం తగ్గింది. గత 5 సంవత్సరాలకు సగటు ఉత్పత్తి 47000 టన్నులు. దీనినిబట్టిచూస్తే ఉత్పత్తి 11 శాతం తగ్గుతుంది.

యాదగిరి దేవస్థానపు ప్రధాన సింహద్వారం

హైద్రాబాద్, మార్చి 9

రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ప్రధాన సింహద్వారపు రజతద్వారాలకు ఈ మధ్య ప్రారంభోత్సవము చేశారు.

గవర్నరు దేవస్థానంలోకి రాగానే నిర్వాహక కమిటీ అధ్యక్షులు శ్రీ రాజా పన్నాలాల్ పిట్టి శ్రీ బొంగు భీమరావు, గుండా భాస్కరరావు గార్లను (రజత సింహద్వార నిర్మాతలను) పరిచయం చేశారు.

గవర్నరుకు సంస్కృతంలో శ్రీ వంగీపురం నరసింహాచార్యులుగారు, సన్మానపత్రం సమర్పించారు.

బాబాపు 22వేల వ్యయంతో శ్రీ బొంగుభీమరావు కీ. శే. గుండాఈశ్వరయ్యగారలు స్వామివారికి ఈ రజత సింహద్వారపు తలుపులుచేయించి సమర్పించుకున్నారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి సతీ సమేతంగా ఈనాడు విచ్చేసి స్వామి వార్ని దర్శించివెళ్ళారు.

ధులాండి నాడు సెలవు

షాపులలో పనిచేసేవారికి జీతంతో సహా

హైద్రాబాదు, మార్చి 9

1951 హైద్రాబాదు దుకాణాలు. వ్యాపార సంస్థల చట్టంక్రింద 13-3-60 తేదీన ధులాండి పండుగ సందర్భంగా దుకాణాలలో పనిచేసే వారందరికీ జీతముతో కలిసి వచ్చేసెలవు దినముగా ప్రకటించబడింది. షాపు యజమానులందరూ తమ గుమాస్తాలకు ఆనాడు జీతంఇస్తూ సెలవు వాడుకోవటానికి అవకాశ మివ్వవలసిందిగా కోరబడుతున్నారు. అలా అవకాశం ఇవ్వని పక్షంలో చట్టవ్యతిరేకత క్రింద కోర్టు చర్యలు తీసుకోబడతాయి.

తుపాకీ కాల్పుల అభ్యాసం

హైద్రాబాద్, మార్చి 9

హైద్రాబాదు జిల్లా, మేడ్చల్ తాలూకా పమీర్‌పేట ప్రాంతంలో, భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు 9, 10 తేదీలలో ఉదయం 8 గం.లు సాయంత్రం 4 గం.ల మధ్య తుపాకీ కాల్పుల అభ్యాసం చేస్తుంది.

పై తేదీలలో అంకిరెడ్డిపల్లి, రంగాపూరు, పార్తపూరు యీ మూడు గ్రామాలు ఖాళీ చేయబడతాయి. ప్రమాద ప్రాంతంలోనికి వచ్చే గ్రామాలకు చెందిన మోట బావులవద్ద కూడా పని నిలిపి వేయబడుతుంది. కాల్పులు జరిగే సమయంలో మనుష్యులుకానీ, పశువులు కాని ప్రమాద ప్రాంతంలోనికి ప్రవేశించకూడదు. సరిహద్దు రేఖమీది గ్రామాలు. 1. పొన్నాలి, 2. గండినరసంపల్లి, 3. యాదగిరిపల్లి, 4. కీసర, 5. కిలోర్ గుట్ట, 6. జయపల్లి, 7 మహాదేవపురం, 8. కొండమర్లు, 9. రామవరం, 10. కాజీపేట, 11. రాంలింగంపల్లి, 11. కేళవాపురం.

నగర వార్తలు

సికింద్రాబాద్‌లో కేంద్ర గ్రంథాలయం ఏర్పాటు

సికింద్రాబాద్ నగరంలో సెంట్రల్ లైబ్రరీకి విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు ప్రారంభోత్సవంచేశారు. పబ్లిక్ గ్రంథాలయాల చట్టంక్రింద ఈ గ్రంథాలయం ఏర్పాటు చేయబడింది. రు. 6 వేలు విలువచేసే పుస్తకాలతో యిది ఏర్పాటు చేయబడింది.

విద్యామంత్రి ప్రసంగిస్తూ దేశంలో ముఖ్యమంత్రిగా ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రంథాలయోద్యమం పెద్ద చరిత్ర అన్నారు. ఈఉద్యమాన్ని బలపరచాలనీ, అందుకు ప్రభుత్వం అన్నివిధాలయిన సౌకర్యాలనూ కలిగిస్తున్నదనీ అన్నారు.

శ్రీ ఎస్. ఏ. శేషాచారి స్వాగతం చెప్పారు.

న్యాయవాదికి ఉత్తర్వు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులుజగన్మోహనరెడ్డి, కుమరయ్యగారలు లోగడ తాము పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం తరఫున ఎవరికి వ్యతిరేకంగా పనిచేశారో ఆ ముద్దాయిల్ని ఇప్పుడు సమర్థించవలదని పూర్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీఆర్. వి. రామారావుకు ఉత్తర్వు చేశారు.

కర్నూలు సెషన్స్‌జడ్జి ఒక కూనీ నేరంలోముద్దాయిల్ని విడుదలచేయగా అందుకు వ్యతిరేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ రామారావు అపీలు చేశారు. అందులో ఐదుగురికి శిక్ష పడింది. ఐదుగురు విడుదలయినారు. ప్రభుత్వంతో తన కంట్రాక్టు ముగిసిన దశలో శ్రీ రామారావు తిరిగి ముద్దాయిలతరఫున హాజరవడానికి సిద్ధపడగా న్యాయమూర్తులు ఆవిధంగా ఉత్తర్వు చేశారు.

గంగాపుత్ర సంఘము

సిటీ గంగాపుత్రసంఘం వార్షికోత్సవమునకై ఒక ఆహ్వాన సంఘము శ్రీ రావులపల్లి నరస్యయ్య అధ్వర్యమున 6-3-60 ఆదివారము చిక్కడపల్లిలో జరిగిన సభలో ఏర్పడినది.

అధ్యక్షులు: శ్రీ సేర్వరాజలింగం, ఉపాధ్యక్షులు: గడుప భూమయ్య, కార్యదర్శి: మైస పరశురాం, సహాయ కార్యదర్శి: జీ జులకొమురయ్య, కోశాధికారి: శ్రీ నాగులరాజమల్లయ్య స్వామి మరి 11గురు సభ్యులుఎన్నుకోబడిరి.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి 9

(వల్లా ఒక్కంటికి 120 తేర్లు)

దొడ్డు బియ్యం	61-8-0 63-12-0
నెంబర్లు కొ:	63-0-0 65-8-0
సాంబర్లు పా:	75-0-0 80-0-0
కొత్తసాంబర్లు	66-0-0 73-8-0
నూకలు	33-0-0 43-0-0
కరంగల్ సాం. పా:	87-0-0 89-8-0
కందులుపెద్దవి కొ:	52-0-0 55-0-0
కందులుచిన్నవికొ:	43-0-0 47-8-0
మినుములు	51-0-0 54-4-0
సెనగలు	45-0-0 46-0-0
తెల్లం	58-0-0 62-0-0
పెసళ్ళు కొ:	47-0-0 53-0-0
తెల్లజొన్నలు	46-0-0 47-8-0
పచ్చ జొన్నలు	39-0-0 42-8-0
మిరపకాయలు	170-0-0 255-0-0
పసుపు	98-0-0 101-0-0
ఉల్లిగడ్డ కొ:	9-0-0 17-0-0
చింతపండు కొ:	70-0-0 95-0-0
నల్లవులువలు	87-8-0 88-12-0
తెల్లనువ్వులు	95-0-0 110-0-0
నల్లలు	40-0-0 43-0-0
పెద్ద కందిపప్పు	78-0-0 81-0-0
చిన్న కందిపప్పు	64-0-0 67-0-0
సెనగపప్పు	56-0-0 57-0-0
పెసరపప్పు	69-0-0 71-0-0
మినుప పప్పు	71-0-0 72-8-0
ఆముదాలు	68-12-0 70-0-0
లంకపిండి	47-0-0 48-0-0
ఇలాతికాయ చి:	72-0-0 75-0-0
యెర్రి నువ్వులు	97-0-0 102-0-0
యెర్రి బొబ్బర్లు	49-0-0 53-0-0
(12 తేర్ల మణుగు)	
అల్లం	6-8-0 7-4-0
యెల్లిగడ్డ	8-12-0 7-0-0
పల్కునూనె	19-5-0
ఆలుగడ్డ	3-4-0 4-6-0

ఈప్రకారం ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వెండి,బంగారాల ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

హైద్రాబాద్, మార్చి 9

సిద్దంబర్ బజార్, ఫోన్	నెం: 4890
బంగారం	182-0-0
అశోక్ ఫీప్స్	182-4-0
నవరసు	84-0-0
వెండి తు: 100కి	219-0-0
చిల్లర తు 1 కి	2-8-6

స్థానికవార్తలు

దక్కన్ క్రానికల్ పత్రిక యజమానులకు పనివారలకు ఉత్పన్నమయిన కార్మిక వివాదంలో రాజీ సంప్రదింపులు విఫలమైనాయని పనివారల సంఘం ఈనెల 10వతేదీ నుండి తమవాంఛితాలు సాధింపబడే వరకు సనిమానివేత సమ్మెను జరుపనిర్ణయించినదని తెలుస్తున్నది.

పబ్లిక్ గార్డెన్సు వద్దగల క్లాక్ టవర్ సమీపంలో అరెస్టు చేయబడిన గోరా మరో 8 మంది కొన్ని గంటల తర్వాత విడుదలచేయబడినారు.

తుంగభద్ర ఎగువ కాలువకు

చెందిన జలవిద్యుచ్ఛక్తి పథకమూ, కుంటల జలవిద్యుచ్ఛక్తి పథకముల మీద పూర్తి పరిశీలన జరపటానికి కొన్ని పథకాల మీదప్రభుత్వం.3,51,700ల అంచనాలను మంజూరు చేసింది.

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు

శాశ్వత న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవరావు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రధాన న్యాయమూర్తి నిర్వహించారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల

రంగారెడ్డి మొన్న శాసనసభలో పరిశ్రమలమంత్రి తరఫున రు. 50,33,400 గ్రాంట్లకు డిమాండ్లు ప్రతిపాదించారు.

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్

పనివారు నేటి సాయంత్రము 5 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను, ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజును కార్పొరేషను ఆవరణలో సన్మానిస్తారు.

అగ్నిప్రమాదం

సికింద్రాబాద్, మార్చి 9

రామగోపాల్ పేటలో మెసర్స్ అరవిందర్ అండ్‌కోగోదాములో నిప్పంటుకొని పెద్దమొత్తంలో సూలు దగ్ధమయినది.నష్టం రు. 8వేలవరకుఉంటుందని అంచనా.

వడ్డాది కవివర్ధంతి

పామర్రు, మార్చి 9

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున మార్చి 2వతేదీన శ్రీ వడ్డాది సుబ్బారాయుడు వర్ధంత్యుత్సవము జరిగింది. సభకు డాక్టరు శ్రీ తుర్లపాటి తిరుమలరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రదేశమందలి సుప్రసిద్ధ కవీశ్వరులలో శ్రీ వడ్డాది సుబ్బారాయుడు ఒకరు. అనేక గ్రంథములను రచించి భాషాసేవ చేశారు. రాజమహేంద్రవరములో జరిగిన సన్మానసభలో శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు శ్రీ సుబ్బారాయుడు కాలికి గండపెండెరమును తొడిగారని శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు టి. వీరాంజనేయులు, చాగంటి శరభయ్య గార్లు ప్రసంగించారు.

అఖిలభారత గిరిజన మహాసభ

న్యూఢిల్లీ, మార్చి 9

అఖిలభారత గిరిజన మహాసభ మే నెల రెండవవారంలో ఆంధ్ర ప్రదేశ్‌లోని గూడెం పజన్సీలో జరుగుతుంది. దీనికి పండిత్‌పంత్ ప్రారంభోత్సవము చేస్తారు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతవహిస్తారు.

శ్రీమతి కేసమ్మ యింట దొంగతనం

ఖమ్మం, మార్చి 9

శ్రీమతి కేసమ్మ అనే ఆమె ఇంట్లో దొంగలుపడి రు. 2,600 విలువయిన వస్తువుల్ని అపహరించారు.

బూర్గంపాడు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

అమ్మకము! అమ్మకము!! అమ్మకము!!!

మీ వజ్రముల కొనుగోలులో ఆలోచించండి.

ఆర్. పెంటోజి
పత్తర్‌గట్టి, హైద్రాబాదు.
ఫోన్: 4769.

ఆర్. పి. పర్మ
పత్తర్‌గట్టి, హైద్రాబాదు.

ప్రకాష్ క్లాత్ స్టోర్స్
నాంపల్లి స్టేషన్‌రోడ్, హైద్రాబాదు. ఫోన్: 34686.
(A. A.)

శనివారం (12-3-60) సా॥ 2-30 విడుదల

రవుమాపిక్చర్స్

నిత్యకల్యాణం పచ్చతోరణం

రచన: దాశరథి పినిశెట్టి

తా: కృష్ణకుమారి, చలం, గుమ్మడి, డి.పి.ఎస్. ఆర్. రమణారెడ్డి సూర్యకాంతం, సీత, నల్లరామమూర్తి.

సంగీతం: పెండ్యాల. దర్శకత్వం: పినిశెట్టి.

రాజేశ్వర్ సికింద్రాబాద్. ? ? ? హైద్రాబాద్.
(Nima) ఉదయ శ్రీ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

చంద్రికా పిక్చర్స్ వారి

శ్రీకృష్ణ రాయబారం (తెలుగు)

తారాగణం: రఘురామయ్య, సంధ్య, గుమ్మడి, హేమలత, రాజనాల.

రహత్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్. లక్ష్మి వరంగల్.

ఆటలు:- 6-00 మరియు 9-30 గం॥

కాంప్లిమెంటరీలు ఫ్రీపాస్‌లు చెల్లనేరవు.

(Trupix) ప్రభాత్ పిక్చర్స్ విడుదల.

18 వ సంయుక్త వారం

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం (తెలుగు)

తా: నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య. కాంతారావు, ప్రమీల, హేమలత- సూర్యకాంతం.

దర్శకత్వం: సి. యస్. రావు. సంగీతం: ఘంటసాల.

రాయల్ హైద్రాబాదు. ఆటలు: 2-00, 5-45, 9-30.

అజంతా సికింద్రాబాదు. ఆటలు: 6-00, 9-30.

మరియు

రామా- (వరంగల్.) పూర్ణా థియేటర్- (విశాఖపట్నం)
హనుమాన్ - రాయ్‌చూర్ నాగేశ్వర్ - కొత్తగూడెం.

రాజశ్రీ విడుదల. (Nima)

10 వ మహత్తర సంయుక్త వారము

ఉద్రేకము కలిగించు పాటలతో, హృదయరంజకమైన చిత్రం.

బి. ఆర్. ఛోప్రా వారి

ధూల్ కా ఫూల్

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, మన్‌మోహన్ కృష్ణ, నంద, లీలాచిట్నీస్, దేవిఖన్నా.

దర్శకత్వం: వ్యాస్ ఛోప్రా సంగీతం: యస్. దత్తా. రచన: పండిట్ ముఖరంశర్మ.

దిల్ షాద్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

ఆటలు: 6-15, మరియు 9-30 గం॥

రెండు థియేటర్లలోను రపా ప్రధాని కృష్ణచెవ్ భారతదేశపు పర్యటన న్యూస్‌రీల్ చూపబడును

(Nima) మువీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండరు ప్రకటన

దిగువ పేర్కొనబడిన పనుల నిర్వహించుటకుగాను, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, చీఫ్ ఇంజనీర్, లోకల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పబ్లిక్ హెల్తు, సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు, డిస్ట్రిక్టు వాటర్ వర్క్సు, హైద్రాబాద్‌లలో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు మొత్తము	చెల్లించవలసిన డిపాజిట్ పైకము
(1) ఆలుగడ్డ బావివద్ద కలెక్టర్ లైన్	రు. 8750/-	రు. 94/-

నోటు:- (1) టెండరు ఫారములను ప్రతిదానికి రు. 1-00 చెల్లించిన 14-3-60 లోపు యీ కార్యాలయమునుండి పొందవచ్చును.

(2) ప్లానుల వివరములు, స్పెసిఫికేషనులు, కంట్రాక్టు షరతులు మున్నగువాటిని యీ కార్యాలయములో పనిచేయు రోజులలో ఉ॥ 10-30 నుండి 4-30 గం॥ లోపు చూడవచ్చును.

(3) టెండర్లు సిటీఇంజనీర్ వారిచే 15-3-1960 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు తీసుకోబడును.

కమీషనర్ తరఫున
సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.



న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, మార్చి 9

ప్రారంభము	22 . 59
ముగింపు	22 . [illegible]

9 వ సంయుక్త వారము

వాహినీ వారి

రాజమకుటం

తారలు: ఎన్. టి. రామారావు, రాజసులోచన, కన్నాంబ, గుమ్మడి, రాజనాల, పద్మనాభం, వంగర

ప్యాలెస్

హైదరాబాద్.

ప్యాలెస్‌లో ప్రతిరోజు

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

అలంకార్

సికిందరాబాద్.

ఆటలు: 6-00, 9-30 గం॥

మరియు

మోహన్ - నిజామాబాద్.

మార్కండేయ - వరంగల్.

—విజయవిడుదల

(Trupix)

నేడే చూడండి:

విక్రం ప్రొడక్షన్స్ వారి

రాజా మలయ సింహ

(తెలుగు)

తారలు- రంజన్- రాజసులోచన, జానకి.

జగత్ టాకీస్

హైదరాబాద్.

ఆటలు: 6-00, 9-30.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీల ద్వారా అభ్యర్థుల ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 9

యూనియను పబ్లిక్ సర్వీసు కమిషను అభ్యర్థులను ఎన్నికచేసే ఉద్యోగాలకూ లేదా అభ్యర్థుల ఎన్నికకు ప్రత్యేక విధానము అవలంబించవలసిన సందర్భాలలోను తప్ప తక్కిన అన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీల ద్వారానే, ప్రస్తుతఉత్తర్వుల ప్రకారం సేకరించడము జరుగుతున్నదనీ, ఢిల్లీ, న్యూఢిల్లీల్లో ఉన్న ఆఫీసులతో సహా అన్ని ఆఫీసులకు యీ ఉత్తరువు వర్తిస్తుందనీ కేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి, శ్రీ వి. ఎన్. దాతార్, లోక్ సభలో శ్రీరామ్‌గారియా అడిగిన ప్రశ్నకు లిఖితముగా జవాబిస్తూ తెలియ జేశారు.

నిర్ణీతమైన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీల ద్వారా లభించని పక్షములో అధికారులు పత్రికలలో ప్రకటనలుచేసి బైటనుంచి అభ్యర్థులను ఎన్నికచేయవచ్చును. ఈ ఉత్తర్వులకు భిన్నముగా చేసే నియామకము ఏదీచెల్లదు అని శ్రీ దాతార్ వివరించారు.

పరిష్కృత దేవనాగర లిపి

ప్రస్తుతము దేవనాగర లిపిని వాడుతున్న అన్ని ప్రభుత్వ వ్యవహారాలలో పరిష్కృత దేవనాగర లిపిని వాడవలసిందని భారత ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలకుసూచించింది. పరిష్కృత దేవనాగర లిపిని ప్రవేశ పెట్టడానికి వివిధ రాష్ట్రప్రభుత్వాలు తీసుకున్న చర్యల విషయమై సర్వశ్రీ భక్తదర్శన్, డి.సి.శర్మ, ఎస్.సి. సామంత, సుబోధ్ హంసా, ఆర్. సి. మాఝీ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యామంత్రి, డాక్టరు కె. ఎల్. శ్రీమాలి, లోక్ సభలో జవాబిస్తూ పైసంగతి వెల్లడించారు.

రాష్ట్రప్రభుత్వాలకు పంపిన ఉత్తరము, ప్రతిని, అవసరమైన చర్యలు తీసుకొనే నిమిత్తము, కేంద్రప్రభుత్వం తాలూకు వివిధ మంత్రిత్వశాఖలకు అందజేయడము జరిగిందని మంత్రి వివరించారు. యంత్ర పరికరాలలో అవసరమైన మార్పులు చేయడానికి కొంతకాలము పడుతుందనీ, అందువల్ల యీ నిర్ణయాన్ని క్రమముగా కొంతకాలముమీద అమలు జరుపవలసి ఉంటుందనీ డాక్టరు శ్రీమాలిచెప్పారు. ప్రస్తుతము వాడుతున్న పుస్తకాలు, మాన్యువలులు, రిజిస్టర్లు, ఫారాలు మొదలైనవి. అవతల పారేసి వెంటనే పరిష్కృత లిపిలో అన్నిటినీ ప్రచురించడము, డబ్బు దండగపనిఅనీ, అవాంఛనీయము అనీ ఆయన విశదము చేశారు.

హిందీ టైపింగు, షార్టు హేండు

హిందీ టైపింగులో శిక్షణ సాలీనా 400మందికీ షార్టుహేండులో సాలీనా 100 మందికీ శిక్షణ యివ్వేందుకు న్యూఢిల్లీలో ఒక శిక్షణ కేంద్రము నెలకొల్పారని కేంద్ర కేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి, శ్రీ వి.ఎన్. దాతార్, లోక్ సభలో శ్రీమధుసూదనరావు ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానములో తెలియజేశారు.

ప్రభుత్వములోని తాత్కాలికోద్యోగులు

మూడేళ్ళపైచిల్కునుంచి కొనసాగుతూ, దీర్ఘకాలముపాటు వారిని అట్టే ఉంచడము అవసరమనుకున్న తాత్కాలికోద్యోగులలో అధికశాతాన్ని శాశ్వతోద్యోగాలుగా మార్పు చేయాలన్నది ప్రభుత్వ విధానమని కేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి, శ్రీ వి. ఎన్. దాతార్, రాజ్యసభలో శ్రీ మహేశ్వర్ నాయర్ అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు. 3 ఏళ్ళ సర్వీసు అయిన తర్వాత, తాత్కాలికోద్యోగులకు క్వాజీపెర్మనెన్సీ యివ్వబడుతుందనీ, యిందువల్ల ఉద్యోగానికి స్థిరత్వము ఏర్పడి, శాశ్వతోద్యోగులకు లభించే పింఛను లాంటి సౌకర్యాలుకూడా వారికి కలుగుతాయనీ శ్రీ దాతార్ చెప్పారు.

1960 జనవరి ఒకటవ తేదీనాటికి క్వాజీపెర్మనెంటు ఉద్యోగులతోసహా కేంద్రప్రభుత్వము క్రింద పనిచేస్తున్న తాత్కాలికోద్యోగులసంఖ్య 6,88,262 అనీ, మొత్తము ఉద్యోగుల సంఖ్యలో యిది 35.5 శాతమనీ, శ్రీ దాతార్ వివరించారు.

ఇంజినీరింగు అధ్యాపకుల కేంద్ర శిక్షణ సంస్థ

బిలాస్‌పూరుకు సమీపములోని కోనీవద్దగల అధ్యాపకుల కేంద్రశిక్షణ సంస్థను పశ్చిమబెంగాల్‌లోనిహరాకు మార్చడానికి భారతప్రభుత్వము నిర్ణయించారు. హరావద్ద ఆధునిక పరికరాలుగల ఇంజినీరింగు కర్మాగారాలు, నిపుణులైన ఇంజినీర్లు వున్నారు. వారి సహకారముతో ఉన్నత శిక్షణ లభించగలదు. కోనీలో వున్న శిక్షణ సంస్థ యావస్తూ అక్కడికి మార్చడములేదు. పారిశ్రామిక శిక్షణ కేంద్రము కోనీలోనే వుంటుంది. ఆ కేంద్రములోని స్థానాల సంఖ్య 316 నుంచి 480కి పెంచారు. తిరిగి 784కు పెంచనున్నారు.

కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ రాజ్యసభలో శ్రీ నిరంజన్ ప్రశ్నకు యిచ్చిన సమాధానములో ఇది తెలియ చేశారు.

మే 1, 2 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ జనసంఘ మహాసభలు

వరంగల్, మార్చి 9

వరంగల్ జనసంఘ కార్యకర్తలు ప్రాంత జనసంఘ్ సంఘటనా కార్యదర్శి శ్రీ ఠాకూర్ అధ్యక్షతన సమావేశమై వరంగల్‌లో మే 1, 2 తేదీలలో జరుగనున్న ప్రాంత జనసంఘ మహాసభల ఏర్పాట్లను పరిశీలించిరి. ఆహ్వానసంఘ ప్రయత్నములు చురుకుగా సాగుచున్నవి. సుమారు 1,000 మంది ప్రతినిధులకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఉన్నతస్థాయిలో రైతుమహాసభ, మహిళా మహాసభ కూడ జరుపుటకు ప్రయత్నములు తీవ్రముగాజరుగుచున్నవి. (ఒ. వి.)

భువనగిరిలో మార్చి 8 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేసిన విశ్వకర్మ విద్యార్థి వసతి గృహ దృశ్యం.

శిశు ఆసుపత్రుల్ని విరివిగా నెలకొల్పాలి

ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజు వివరణ

గుంటూరు, మార్చి 9

భావిభారత పౌరులు కాబోయే పిల్లల సంక్షేమము దృష్ట్యా ప్రతిప్రాంతములో శిశు ఆస్పత్రులను నిర్మించాలని, దేశ భవిష్యత్తు పిల్లల భవిష్యత్తుపై ఆధారపడింది. గనుక ఈ పిల్లల ఆస్పత్రుల నిర్మాణావశ్యకతను విస్మరించరాదనీ అందుకనే తాము ఆరోగ్యశాఖామంత్రి అయిన నాటినుంచీ పిల్లల ఆస్పత్రుల నిర్మాణమునందర్భములో శ్రద్ధవహిస్తున్నామనీ, రాష్ట్రఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, జనరల్ ఆస్పత్రి ఆవరణలో మెడికల్ కాలేజి అభివృద్ధి సంఘమువారిచే నిర్మింపబడిన పిల్లల ఆస్పత్రికి ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

(క్లుప్తముగా యీవార్తను నిన్ననే యిచ్చాము వివరాలు యిక్కడ ఇస్తున్నాము.)

"సభకు జిల్లాకలెక్టరు శ్రీ ఎం. ఎ. హాలీమ్ అధ్యక్షత వహిస్తూ, ప్రజాసహకారానికి ఈ పిల్లల ఆస్పత్రి భవనము ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు.

డా॥ సి. హనుమంతరావు (మెడికల్ కాలేజి అభివృద్ధి సంఘ కార్యదర్శి) భవన నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు తెల్పుతూ, ఈ నిర్మాణము విషయములను మునిసిపాలిటీవారు రు. 50,500జూట్ మిల్సు అధిపతి శ్రీ భువాల్కా రు. 25,000/- ఇచ్చారనీ, మొత్తము రు. 93,300 లతో ఈ పిల్లల ఆస్పత్రి నిర్మింపబడిందని అన్నారు.

అనంతరము మంత్రి శ్రీ పి.వి.జి. రాజు మాట్లాడుతూ, వైద్య విద్య, ఆరోగ్యము అనేవి రాజకీయ పుటోత్తిడికి, ప్రభావానికి, తగాదాలకు అతీతముగా ఉండాలనీ, అలా అయితే తప్ప దేశము ఈరెండు అంశాలలో బాగుపడదనీ, ప్రభుత్వము బలవత్తరమైన ఒక మహావ్యవస్థ గనుక వీటి అన్నిటికి దూరముగా ఉండి నిగ్రహముతో వ్యవహరించాలనీ, దేశములో ఒకప్రక్క విద్యావ్యాప్తి బహ్మాండంగా పురోగమిస్తున్నా, మరోప్రక్కదానిలో సత్తువ అర్హతలు సన్నగిల్లిపోతున్నవనీ, అలాంటి పరిస్థితిఏర్పడటానికి కారణం రాజకీయపుటోత్తిడేనని, ఈ రుస్థితి తొలగిపోవాలనీ అన్నారు.

వెనుకబడిన తరగతుల సంగతి ప్రస్తావిస్తూ, హరిజనులలోను, వెనుకబడినవారిలోను విద్యావ్యాప్తి పెంపొందింపచేస్తూ ముందు తరగతులవారు వారు వెనుకబడిన తరగతులవారుగా తయారయ్యే ప్రమాదం రాకుండా చేయటానికి ప్రతిఒక్క చర్య తీసుకోవాలనీ, వీరుగూడా వెనుకబడిన తరగతులవారుగా తయారయ్యే ప్రమాదము రాకుండా చేయటానికి ప్రతిఒక్క చర్యతీసికోవాలనీ, వీరుగూడా వెనుకబడిన తరగతులవారుగా తయారయ్యేటట్లయితే దేశం మొత్తం పాడవుతుందనీ, కనుక ప్రమాదాన్ని గుర్తించాలనీ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

"విద్య, ఆర్థిక సౌభాగ్యం ఈరెండు పురోగమిస్తున్న సమాజంలోనిభాగాలు సాధారణంగా సంక్షేమం, ఆర్థిక సంపద ఈ రెండు ఉత్తమ విజ్ఞానార్జనకు దోహదంకావు. ధనాఢ్యులు భోగభాగ్యాలతో తూలతూగటం తప్పితే అంతగా ఉత్తమ విజ్ఞానార్జనకు పూనుకోలేరనేది సత్యసత్యం.

వైద్యం, మందుల సంగతి ప్రసంగిస్తూ ఇది అందరికీ అన్ని రాజకీయ పక్షాలవారికి ఒకటేనని పెట్టుబడిదారీ మందులని, సామ్యవాద మందులని, కాంగ్రెసు మందులని, కమ్యూనిస్టు మందులని స్వతంత్రపార్టీ మందులని ఉండవని, మందులన్నీ ఒకటేనని, ఆ మందు శాస్త్రీయమయినదనీ, అధునాతన మయినదనీ అన్నారు.

సూక్ష్మంలో తప్పిన మోక్షం

కొలంబో, మార్చి 9

సిలోన్ ప్రధానివిజయానందదహనాయకే కారులో వెళ్లుతుండగా మూడు అడవి ఏనుగులు ఆతని కారుకు అడ్డుగా వచ్చాయి, కొద్దిలో ఈ మనిదురర్మరణప్రమాదం తప్పిపోయినది:

ఉవారాష్ట్రంలోఒకఎన్నికల సమావేశంలో పాల్గొని అడవి మధ్యలో గల రోడ్డుపై ప్రయాణం చేస్తుండగా ఈ సంఘటన జరిగినది. ఒక మొగడి, ఆడఏనుగు దాని పిల్ల కాన్పించినవి. మొగ ఏనుగు కారుపైకి రాఉంకించగా కారును మరోవైపు మళ్లించడమైనది.

మంగళగిరి ఆసుపత్రి అభివృద్ధి

వైద్యశాఖ డైరెక్టర్ హామీ

మంగళగిరి, మార్చి 9

ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు వైద్యశాఖడైరెక్టరుమేజర్ కె. యన్. రావు జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ ఆర్. ఆర్. రెడ్డి గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ మరికొందరితో మంగళగిరి రెండు కొండల మధ్య కట్టిన టి. బి. శానిటోరియంకు మొన్న వచ్చిరి. అచ్చట హాస్పటలు సూపరింటెండెంటు లేడీ డాక్టర్ మంత్రికి పుష్పమాలలు వేసి ఆహ్వానించిరి.

మంత్రికి రోగుల అన్ని వార్డులు చూపించి హాస్పటలు యింకా అభివృద్ధి చేయవలసినపద్ధతులు వివరించిరి. రోగులను వారి క్షేమములు చికిత్స వారి సౌకర్యములను అడిగి తెలుసుకొని నూతనముగా కట్టుచున్న ఆపరేషన్ థియేటరును చూచిరి.

మంగళగిరి జర్నలిస్టు సంఘంవారు మంగళగిరి జనాభా 80 వేలు చుట్టూ గ్రామాలలో 30 వేలు జనాభా వుండి యిచ్చట వున్న యల్ యఫ్. హాస్పటలులో ప్రసూతి సౌకర్యములు లేక తగినమందులు ఆపరేషన్ సామానులు లేక రోగులకుతగిన వైద్యసౌకర్యములు లభించుటలేదని బీదలు ప్రసూతికొరకు గుంటూరు విజయవాడలు పోవుటకు ఆర్థికయిబ్బందులు పడుచున్నారు గాన ప్రజా సౌకర్యము, వైద్య సౌకర్యము లభించుటకు హాస్పటలును ప్రభుత్వము తీసుకొని అన్ని సౌకర్యములు గల హాస్పటలుగా చేసి ప్రజలకు వైద్యసౌకర్యము గలుగునట్లు చేయుమని కోరిరి. అందుమీద డైరెక్టరు రావుసంవత్సరములో హాస్పటలు తీసుకొనబడునని ప్రజలకు తగు వైద్య సౌకర్యములు గలుగజేయబడునని చెప్పిరి. (స. వి.)

గ్రామ సహాయకులకు శిక్షణ

మంగళగిరి పంచాయతీసమితి ఆధ్వర్యమున చినజాకానిలో గ్రామసహాయకుల శిక్షణ శిబిరము 8 రోజులు జరుపబడెను.

శ్రీ డి. రమాకాంతరావు శిక్షణ శిబిర ప్రారంభోత్సవము జరిపిరి.

శ్రీ కొత్తా రామకోటయ్య సభకు అధ్యక్షత వహించిరి.

శ్రీ కె. వి. సుబ్బయ్యచౌదరి పతాకోత్సవము జరిపిరి. యీ శిక్షణ శిబిరములో 40 మంది శిక్షణ పొందిరి. వ్యవసాయము, పశుపోషణ, సహకార విధానము కోళ్ళ పెంపకము గృహపరిశ్రమలమీద ఉపన్యాసములు ఇవ్వబడెను.

బ్లాకు ఆఫీసరు శ్రీ యం. లింగేశ్వరరావు బ్లాకువారు చేయుఅభివృద్ధి కార్యములు వివరించిరి.

శ్రీ గుర్రం వెంకటేశ్వరరావు అభివందన సమర్పణతో శిబిరము ముగింపు కాబడెను. (స్వ. వి.)

స్వతంత్రపార్టీ సమావేశం

విజయవాడ, మార్చి 9

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని రంగాభవనంలో 19వ మార్చి 1960న సాయంత్రం 2 గంటలకు జరుగుతుందని శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ప్రకటిస్తున్నారు. సభ్యత్వ సమాచార సేకరణ, ధనసేకరణ. లెక్కల మంజూరు సిద్ధాంత చర్చావేదికలఏర్పాటుగురించి ఈ సమావేశములోచర్చిస్తారు (స్వ. వి)

లేఖావళి

విజయవాడ హిందీ ప్రేమీమండలి ఎన్నికల గలభా

ఆర్యా!

విజయవాడ హిందీ ప్రేమీమండలి ఎన్నికలు లోగడ వాయిదా వేయబడినవి. తిరిగి ఎన్నికలు జరుగుటకు అధ్యక్షులు కాకరపర్తి భావ నారాయణ మార్చి 6వ తేదీ సాయంత్రం హిందూ హైస్కూలులో ఎన్నికలు జరుగునని నోటీసుపంపినారు. దక్షిణభారతహిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ తరపున శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ మార్చి 6 వ తేదీ ఉదయం ప్రేమీమండలిఎన్నికలు జరుగునని ఇంకొక నోటీసు సభ్యులలో కొంతమందికి పంపిరి.

ఆరోజు ఉదయం హిందీ ప్రచారక విద్యాలయంలో ప్రేమీమండలిసభ్యుల సమావేశంలో ప్రేమీమండలి సభ్యుల సమావేశం జరిగినది. సమావేశకర్త శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ తొలుత ఎన్నికలను గురించి చెప్పిరి. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ఈ సభ అశాస్త్రీయమని పాయింటాఫ్ ఆర్డర్‌ను ప్రవేశపెట్టిరి.

విజయవాడ పట్టణములో హిందీ ప్రేమీమండలి అమలునందు ఉన్నందువల్లనూ, ప్రేమీ మండలి అధ్యక్షులు కార్యదర్శి కలిసి నేటిసాయంత్రంఎన్నికల నిమిత్తం మీటింగుజరుగునని నోటీసు పంపినందువల్లనున్నూ, మీటింగుకు అధ్యక్షుడు లేనందువల్లనున్నూ ఈ మీటింగు జరుపుట అశాస్త్రీయమని చెప్పిరి,

ఈ పాయింటాఫ్ ఆర్డర్‌ను శ్రీ శ్రీనివాస అయ్యంగారు తోసివేసిరి, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి తమఅసమ్మతిని ప్రకటిస్తూ సభనుండి వాకౌటు చేసి వెళ్ళిపోయిరి. తరువాత ప్రేమీ మండలి అధ్యక్షుడు శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠి ఈ మీటింగు నోటీసులు సభ్యులలో ఎక్కువమందికి పంపనందుకున్నూ అధ్యక్షుడనయిన నేను కార్యదర్శియును నేటి సాయంత్రము మీటింగు జరుగునని నోటీసు పంపినసంగతి తెలిసియుండియు మీటింగు నిరంకుశంగా జరుపుతున్నందుకున్నూ మీటింగులో పాల్గొన్న సభ్యులలో కొంతమంది అసభ్య ప్రవర్తనకున్నూ అసమ్మతిని ప్రకటిస్తూ శ్రీ మల్లెల శ్రీరామమూర్తి వారదనను బలపరుస్తూ సభనుండి వెళ్ళిపోయిరి. వారి వెంట ఉపాధ్యక్షులు కూనల పూర్ణచంద్రరావు, బయన వీరరాఘవరావు గార్లున్నూ, కార్యవర్గసభ్యులు అయిన శ్రీ కొలిశెట్టి హనుమయ్య,వారణాసి గురుమూర్తి దీక్షితులు గారలున్నూ సభనుండి వెళ్ళిపోయిరి.

ఇట్లు

టి. రాధాకృష్ణమూర్తి

విజయవాడ హిందీ ప్రేమీమండలి సభ్యులు

ఫిలింలమీద సుంకం

ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి నిరసన

విజయవాడ, మార్చి 9

ఆంధ్రఫిలిం వాణిజ్యమండలి కార్యవర్గం శ్రీ డి. కామరాజు అధ్యక్షతక్రిందసమావేశమై సినిమాఫిల్ములమీద ఎక్సైజు సుంకాన్ని విధించే ప్రతిపాదనపట్లనిరసనప్రకటించింది. ఎక్సైజు చేసిన సినిమా ఫిల్ములపై అదనపు సుంకాన్ని విధించడానికి భారత ప్రభుత్వంవారు ప్రతిపాదించినవార్త దేశంలోని ఫిలిం పరిశ్రమకు- ప్రత్యేకంగా తెలుగు- మార్కెట్టుకు పిడుగుపాటువలె పచ్చిపడిందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. ఈ పన్నువల్ల ఫిల్ముల నిర్మాణవ్యయం ఒక్కొక్కదానికి లక్షన్నర రూపాయలు పెరగడమే గాక పెట్టిన పెట్టుబడికూడా రాకపోవచ్చునని కూడా వారు ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

10 వ వార్షిక "బ్రిడ్జి" పోటీలు

ఆంధ్రజింఖానాక్లబ్ ఆధ్వర్యంక్రింద 10వ "బ్రిడ్జి" పోటీలు ఈనెల 26నుంచి 29వరకు ఇక్కడ జరుగుతాయి.

నాటక వివరాల సర్వస్వం

భారతదేశంలోగల అన్ని భాషలలోనూ వ్రాయబడిన (అచ్చుఅయినవీ-కానివీ) నాటకముల వివరాలను తయారుచేయడానికి భారతీయనాటక సంఘం నిశ్చయించింది. తెలుగు భాషలో ఇంతవరకూ వచ్చిన నాటకాల జాబితా ప్రకారం 1,125 అని తేలింది. 330మంది నాటక రచయితల గ్రంథాలు ఈ సర్వస్వంలో చేర్చబడినాయి. ఈ పని నంతటినీ నాట్యకళ సంపాదకులు శ్రీ శ్రీనివాస చక్రవర్తి క్రోడీకరించారు.

పురపాలక సంఘ బడ్జెటు

1960-61 సంవత్సరానికి పురపాలకసంఘ ప్రత్యేకాధికారి శ్రీ అజిత్ సింగ్ తయారు చేసిన బడ్జెటు అంచనాలు అభ్యుదయకరంగాను, పార్టీ రాజకీయాలకు అతీతంగానూవున్నవని పూర్వం పురపాలక సంఘంలోని కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు ఒకప్రకటనలో తమ హర్షం ప్రకటించారు.

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయదమేమనగా ఖమ్మంజిల్లా, యెల్లందు తాలూకా, ఉసిరికాయలపల్లి గ్రామకాపురస్తులు శ్రీ కొమరగిరి రామలింగేశ్వరరావుగారిని నేను 1953 సంవత్సరంలోనున్నూ, తే. 31-3-1959 దిననూ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ క్రింద మేనేజింటుగా నియమించి యున్నాను. వారికి సదరుపవర్లక్రింద మేనేజిమెంటు అధికారముతప్ప అప్పు తెచ్చుటకుగాని, గ్రామములు విక్రయించుటకుగాని అధికారము యిచ్చియుండలేదు. వారు చేసిన అక్రమచర్యలకు వారే స్వంతముగా బాధ్యులు కాగలరు. సదరు శ్రీ కొమరగిరి రామలింగేశ్వరరావుగారు నన్ను నష్టపరచుటకు అధికార దుర్వినియోగము చేసినందున సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రద్దుపరచుచు వారికి నోటీసు సహా యిచ్చియున్నాను. అందువల్ల యీ రోజులగాయితు నా యెస్టేటుకు సంబంధించిగాని, నా కుమార్లు కుమార్తెల యెస్టేట్లకు సంబంధించిగాని పై వారు యేవిధముగాకూడ మేనేజిచేయుటకు హక్కులేదని తెలియజేయడమైనది. అట్లు జరిపినగు చెల్లనేరదు.

ఇట్లు

పర్సా శారద,

భూస్వామిని కారేపల్లి, ఉసిరికాయలపల్లి వగైరా గ్రామములు

యెల్లందు తాలూకా, ఖమ్మం జిల్లా.

జాతీయ పొదుపు నినాద పోటీ

జాతీయ పొదుపుకు సంబంధించిన నినాద పోటీలకు ఎంట్రీలు కోరబడుచున్నవి. నినాదాలు గేయరూపంలో రెండు లేక నాలుగు పంక్తులలో నుండవలెను. వాటి ప్రధానోద్దేశం జాతీయ పొదుపు ఉద్యమాన్ని వ్యాప్తిలోనికి తెచ్చునట్లుండవలెను. ఈ పోటీలు దిగువ నిబంధనలకు కట్టుబడి యుండును.

1. నినాదాలు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషలలో నుండవలెను.
2. ఎంట్రీలన్నీ సమాచార, పౌర సంబంధాల డైరెక్టర్‌గారికి 15-4-60 నాటి వరకు చేరవలెను.
3. ఒక వ్యక్తిపైన పేర్కొన్న మూడు భాషలలో ఒక్కొక్క ఎంట్రీ మాత్రమే పంపవర్హత కలిగి యుండును. ఒకే వ్యక్తి పంపినఎంట్రీలు పైన పేర్కొన్న మూడు భాషలలో వేరువేరుగావుంటే తప్ప ఒకటి కంటె ఎక్కువ తీసికొనబడదు.
4. ప్రతి భాషలోను ఉత్తమంగా ఎన్నుకోబడిన మొదటి రెండింటిలో ప్రథమ బహుమతికి 50 రూపాయలు, ద్వితీయ బహుమతికి 25 రూ. యివ్వబడును. ఇవి కాక ప్రతి భాషలోను మూడేసి కన్‌సోలేషన్ బహుమతులివ్వబడును.
5. బహుమతులన్నీకూడ 12 ఎండ్ల జాతీయ పొదుపు వార్షిక సర్టిఫికేట్ల రూపంలో యివ్వబడును.
6. బహుమతి పొందిన నినాదాల కాపీరైట్ హక్కులు జాతీయ పొదుపు డైరెక్టరుగారే కలిగి యుందురు.
7. బహుమతులిచ్చే విషయంలో జాతీయ పొదుపు డైరెక్టర్ అధ్యక్షతన యేర్పడే అడ్-హాక్ కమిటీదే తుది నిర్ణయము. పోటీ ఫలితములు 1960 జూన్‌లో వెలువడే ఆంధ్రప్రదేశ్ మ్యాగజిన్‌లో ప్రకటింపబడును.
8. నిర్ణయ ప్రకటన తరువాత ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. పోస్టేజి పంపనిచో పోటీలో నెగ్గిన ఎంట్రీలు తిరిగి పంపబడవు.

వేలం నోటీసు

ది॥ 1 ఏప్రిల్ 1960 నుండి మార్చి 1961 వరకు, నీలోఫర్ ఆస్పటల్‌కు సంబంధించిన సైకిల్ స్టాండ్ యొక్క కాంట్రాక్టు ది॥ 22 మార్చి 1960 ఉదయం 11-00 గం॥ లకు ఆస్పటల్ సూపరింటెండెంటుగారి సమక్షమున వేలం వేయబడును.

వేలంపాట పాడగోరువారు పాట మొదలు పెట్టక మునుపే, డిపాజిట్టు రు. 250/- మొత్తము రెవిన్యూ డిపాజిట్టు పేర హైదరాబాద్ స్టేట్ బ్యాంకునందుగానీ, మరి ఏదైన చాని ప్రాంచి నందు గానీ, సూపరింటెండెంటుగారి పేర జమకట్టి నట్లుగా చలానా ఫారమును చూపవలయును.

వేలమునందు ఎక్కువ పాటపాడినవారు ఒక రూపాయిస్టాంపు అంటించి సూపరింటెండెంటు గారి బాండు వ్రాసి ఇయ్యవలయును. ఈ వేలమునకు సంబంధించిన ఇతర నిబంధనలను, సదరు ఆఫీసునుండి పనిచేయు కాలమునందు అనగా ఉ॥ 10-00 గం॥ ల నుండి సాయంత్రము 5-30 గం॥ వరకూ పొందవచ్చును.

ది దక్కన్ పోర్సిలేన్ అండ్ అనామిల్ వర్క్సు లిమిటెడ్

2707, బాకారం, ముషీరాబాద్, హైదరాబాద్.

వాటాదార్లకు నోటీసు

పై కంపెనీ వాటాదార్ల యొక్క 18 వ సర్వసభ్య సమావేశము 1960 సం॥ ఏప్రియల్ 4 వ తేదీ (సోమవారము) నాడు జరుగుటకు నిశ్చయింపబడినదని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు 15-3-1960 తేదీ నుండి 4-4-1960 తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసియుంచబడును.

రేపే సా॥ 3-30 నుండి విడుదల

ఈ ముగ్గురు యువతులు చారిత్రాత్మకమైన ఢిల్లీ, కలకత్తా, మైసూర్ పట్టణములను అతివినోదముగా చూపింతురు.

నియోలైట్ ఫిల్మ్స్:

మేడమ్ X Y Z

తా: షకీల, నళినీఝాంకర్, సురేష్, సమ్మి, జావిడ్, కమర్, పూర్ణిమ, భగ్‌వాన్, ప్రాణ్.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.

సంగీతం: చిత్రగుప్త.

అశోక్

హైద్రాబాద్.

(Trupix)

మనోహర్

సికింద్రాబాద్.

—మెజిస్టిక్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

తనను రెండవపెళ్ళి చేసుకున్న భర్తకు విద్య లేకపోయినా భర్తతోపాటు భర్త కుటుంబాన్నంతటిని తన కుటుంబముగా భావించి చివరకు సమిష్టికుటుంబం సౌభాగ్యానికి తోడ్పడిన మహా యిల్లాలి కథ!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కులదైవం

(హైద్రాబాద్‌లో తయారుచేయబడిన చిత్రము)

తారాగణం: అంజలీదేవి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ, చలం, రేలంగి.

దీపక్ మహల్

హైద్రాబాద్.

ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్. పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.

(Trupix) —నవయుగ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad (A.P)